


# సూర్య
నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 58

మంగళవారం | 19 డిసెంబర్ 2023 | విజయవాడ

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


**అనుగ్రహం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుక్ల సప్తమి సా.4.06, పూర్వాభాద్ర రా 3.11, వర్జ్యం. ఉ.10.50 నుంచి 12.19 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.39 నుంచి 9.23 వరకు తిరిగి రా.10.38 నుంచి 11.30 వరకు

## అభ్యర్థుల ఎంపికలో
# జగన్ మార్క్



● గెలుపే ప్రామాణికంగా అభ్యర్థుల ఎంపిక ● విజయవాడ ఎంపీ స్థానంలో వైసీపీ నుంచి బీసీ అభ్యర్థి? ● సీఎం జగన్ నిర్ణయాలపై ఎమ్మెల్యేల్లో ఉత్కంఠ ● తాజా జాబితాలో రేస్‌లో ఎవరెవరు? ● మార్పులకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

ప్రతీ సీటు గెలవాలి. ఏ ఒక్క అవకాశం వదులుకోకూడదు. ఇదీ జగన్ లెక్క. ఇందు కోసం గెలుపే ప్రామాణికంగా అభ్యర్థుల విషయంలో మార్పులు మొదలు పెట్టారు. ఎక్కడ ఎవరిని దించాలో డిసైడ్ చేస్తున్నారు. ఇప్పటికే 11 మందిని మార్చుతూ పార్టీ అధికారికంగా జాబితా విడుదల చేసింది. తూర్పు గోదావరి జిల్లాలో మరో మూడు స్థానాల్లోనూ మార్పులు ఖాయమయ్యాయి. ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేటలో అభ్యర్థుల మార్పు ఖాయమైంది. తాజాగా మరో జాబితా సిద్ధమైంది. టీడీపీ, జనసేన పొత్తులో భారీగా ఆశలు పెట్టుకున్న గోదావరి జిల్లాల్లో జగన్ మార్క్ నిర్ణయాలు మొదలయ్యాయి. ఏ నియోజకవర్గంలో ఏ వర్గానికి చెందిన వారిని అభ్యర్థిగా నిలబెట్టాలనేది నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ముఖ్యుల నుంచి అందుతున్న సమాచారం మేరకు జాబితా ప్రకటనకు రంగం సిద్ధమైంది.

వివరాలు-2లో

## ప్రపంచంలోనే అతిపెద్ద
# ధ్యాన మందిరం


6లో

● ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన మందిరాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ ● వారణాసిలో 'స్వరవేద్ మహా మందిర్ ధామ్' నిర్మాణం ● ఏకకాలంలో 20 వేల మంది ధ్యానం చేసుకునే సదుపాయం ● ఏడు అంతస్తుల్లో భారీ నిర్మాణం

ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అతి పెద్ద ధ్యాన మందిరాన్ని సోమవారం ప్రారంభించారు. వారణాసిలో 'స్వరవేద్ మహా మందిర్ ధామ్' పేరిట ఈ ధ్యాన మందిరం నిర్మించారు. ఇక్కడ ఏకకాలంలో 20 వేల మంది ధ్యానం చేసుకోవచ్చు. ఈ ధ్యాన మందిరాన్ని ఏడు అంతస్తుల్లో నిర్మించారు.



## రాష్ట్రపతి ముర్ముకు
# సాదర స్వాగతం

● పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, అధికారులు ● ఐదు రోజులపాటు రాష్ట్రపతి నిలయంలో బస

వివరాలు-2లో

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


5లో

● లాభాల స్వీకరణకు మొగ్గు చూపిన ఇన్వెస్టర్లు ● 168 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ ● 38 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

## భారత్‌లో మళ్లీ కరోనా కలకలం

● మొన్న కొత్తగా వెలుగులోకొచ్చిన 335 కేసులు ● కరోనా బారిన పడి కేరళలో నలుగురు, యూపీలో ఒకరి మృతి ● మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1,701గా ఉందన్న ఆరోగ్య మంత్రిత్వశాఖ


6లో

## పార్లమెంట్ నుంచి 77 మంది
# ఎంపీల సస్పెన్షన్

● లోక్ సభ నుంచి 30 మంది, రాజ్యసభ నుంచి 47 మంది ● శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్ ● ఇటీవల లోక్ సభలోకి చొరబడిన ఇద్దరు వ్యక్తులు ● పొగ వదిలి తీవ్ర కలకలం సృష్టించిన వైనం ● ఇది కేంద్రం భద్రత వైఫల్యం అని ప్రతిపక్షాల ధ్వజం ● నిన్న కూడా దద్దరిల్లిన లోక్ సభ


6లో

ఇటీవల లోక్ సభలోకి చొరబడిన ఇద్దరు వ్యక్తులు టియర్ గ్యాస్ వదిలి తీవ్ర కలకలం సృష్టించడం విదితమే. అయితే, హై సెక్యూరిటీ ఉండే పార్లమెంట్ భవనంలోకి కొత్త వాళ్లు ఎలా ప్రవేశించారని అంటూ ప్రతిపక్షాలు మండి పడుతున్నాయి. పార్లమెంట్ భవనంలో ఎంపీల భద్రత ఒట్టి డొల్ల అని కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నాయి.

## చంద్రబాబు ముందస్తు బెయిల్
# పిటిషన్‌పై విచారణ వాయిదా

● గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమాలు జరిగాయంటున్న సీఐడీ ● చంద్రబాబుపై కేసు ● ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు పిటిషన్


2లో

## భూములిచ్చిన
# నిర్వాసితులకు న్యాయమేది?


2లో

● ఏపీలో మేం జనసేనతో కలిసి పనిచేస్తున్నాం ● పార్వతీపురం జిల్లాలో టిడ్కో ఇళ్లను పరిశీలించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## ఉక్కు బాధితులకు
# అండగా ఉంటాం

● తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ● జగన్ పాలనలో నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతింది ● దిగ్విజయంగా ముగిసిన యువగళం ● పాదయాత్రలో లోకేశ్‌తో కలిసి నడిచిన నారా భువనేశ్వరి, వసుంధర ● గాజువాక శివాజీనగర్ వద్ద యువగళం ఆవిష్కృతమైన ముగింపు ఘట్టం ● యువగళం సైనికులకు లోకేష్ కృతజ్ఞతాభినందనలు

ఎట్టి పరిస్థితుల్లోనూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అంగీకరించబోమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. సోమవారం నారా లోకేష్‌ను విశాఖ ఉక్కు నిర్వాసితులు కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ భారతదేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం విశాఖ ఉక్కు. విశాఖ ఉక్కు ఇప్పటి వరకు రూ.40 వేల కోట్లను వివిధ పన్నుల రూపంలో కేంద్ర, రాష్ట్రాలకు చెల్లించిందని నారా లోకేష్ తెలిపారు. ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్న ఇలాంటి ప్రతిష్టాత్మకమైన సంస్థను ప్రైవేటీకరణ చేస్తుంటే కేసులకు భయపడి జగన్మోహన్‌రెడ్డి నోరు మెదపడం లేదు.


2లో

## నేడే ఐపీఎల్
# ఆటగాళ్ల వేలం



5లో

● దుబాయిలో ఏర్పాట్లు పూర్తి ● మరి కొన్ని నెలల్లో ఐపీఎల్-2024 సీజన్ ● వేలానికి మొత్తం 333 మంది ఆటగాళ్లు ● విదేశీ ఆటగాళ్ల సంఖ్య 119

సూర్య
విజయవాడ
మంగళవారం
19 డిసెంబర్ 2023




## ఎంపీ అభ్యర్థుల జాబితా రెడీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాకీయంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అధికార కాంగ్రెస్ ఇప్పుడు లోక్ సభ సీట్ల పైన గురి పెట్టింది. సోమవారం జరిగిన పీఏసీ సమావేశంలో నెల ముందుగానే లోక్ సభ ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేసారు. దీంతో, లోక్ సభ సీట్ల వారీగా మంత్రులను ఇంఛార్జ్ లుగా నియమించారు. ఢిల్లీ పర్యటనలో అభ్యర్దుల ఖరారు పైన చర్చించను న్నారు. ఇప్పటికే జాబితా పైన ఒక అంచనాకు వచ్చినట్లు సమాచా రం.తెలంగాణలో లోక్ సభ ఎన్నికల్లో మెజార్టీ సీట్ల గెలువు బాధ్యత హైకమాండ్ సీఎం రేవంత్ కు అప్పగించింది. లోక్ సభ ఎన్నికల్లోనూ మెజార్టీ సీట్లు సాధించాలని టార్గెట్ ఫిక్స్ చేసింది. దీంతో ముందుగానే అభ్యర్దులను ఖరారు చేసి ప్రజల్లోకి పంపాలని భావిస్తున్నారు. అందులో భాగంగా కాంగ్రెస్ అభ్యర్దుల ఎంపిక పైన ఇప్పటికే ఒక అంచనాకు వచ్చారు. అభ్యర్దుల ఖరారులో రేవంత్ సూచనలకు ప్రాధాన్యత దక్కనుంది. అభ్యర్దులను ఏఐసీసీ అధికారికంగా ప్రకటించనుంది. 12 స్థానాల్లో ఇప్పటికే అభ్యర్దుల పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఏకాభిప్రాయంతో వీరి పేర్లను అధికారికంగా ప్రకటించనుంది. నల్గొండ లోక్ సభ నుంచి జానారెడ్డి లేదా పటేల్ రమేశ్ రెడ్డి కి ఛాన్స్ దక్కనుంది. మల్కాజ్ గిరి నుంచి మైనంపల్లి హనుమంత రావును బరిలోకి దింవుతారనే ప్రచారం సాగుతున్నా, తాజాగా కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి పేరు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఖమ్మం సీటు వామపక్షాలకు కేటాయించే ఛాన్స్ ఉంది. పెద్దపల్లి నుంచి వివేక్ కుమారుడు వంశీ, ఖమ్మం నుంచి రేణుకా చౌదరి లేదా పోట్ల నాగేశ్వరరావు పేర్లు రేసులో ఉన్నాయి. మహబూబాబాద్ నుంచి బలరాంనాయక్ లేదా విజయాబాయి లో ఒకరిని ఎంపిక చేసే అవకాశం ఉంది.

# అభ్యర్థుల ఎంపికలో జగన్ మార్క్

**● గెలుపే ప్రామాణికంగా అభ్యర్థుల ఎంపిక ● విజయవాడ ఎంపీ స్థానంలో వైసీపీ నుంచి బీసీ అభ్యర్థి? ● సీఎం జగన్ నిర్ణయాలపై ఎమ్మెల్యేల్లో ఉత్కంఠ ● తాజా జాబితాలో రేస్‌లో ఎవరెవరు? ● మార్పులకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి**

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రతీ సీటు గెలవాలి. ఏ ఒక్క అవకాశం వదులుకోకూడదు. ఇదీ జగన్ లెక్క. ఇందు కోసం గెలుపే ప్రామాణికంగా అభ్యర్థుల విషయంలో మార్పులు మొదలు పెట్టారు. ఎక్కడ ఎవరిని దించాలో డిసైడ్ చేస్తున్నారు. ఇప్పటికే 11 మందిని మార్చుతా పార్టీ అధికారికంగా జాబితా విడుదల చేసింది. తూర్పు గోదావరి జిల్లాలో మరో మూడు స్థానాల్లోనూ మార్పులు ఖాయమయ్యాయి. ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేటలో అభ్యర్దుల మార్పు ఖాయమైంది. తాజాగా మరో జాబితా సిద్ధమైంది. టీడీపీ, జనసేన పొత్తులో భారీగా ఆశలు పెట్టుకున్న గోదావరి జిల్లాల్లో జగన్ మార్క్ నిర్ణయాలు మొదలయ్యాయి. ఏ నియోజకవర్గంలో ఏ వర్గానికి చెందిన వారిని అభ్యర్థిగా నిలబెట్టాలనేది నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ముఖ్యుల నుంచి అందుతున్న సమాచారం మేరకు జాబితా ప్రకటనకు రంగం సిద్ధమైంది. అందులో ప్రస్తుత మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలక్రిష్ణ ను వచ్చే ఎన్నికల్లో రాజమండ్ర రూరల్ నుంచి బరిలోకి దింపనున్నారు. ప్రస్తుతం ఆయన రామచంద్రపురం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రామచంద్రపురం నుంచి ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోసు పేరు ఖరారు అయినట్లు తెలుస్తోంది. సీనియర్ నేత, ఎమ్మెల్సీగా ఎన్న తోట త్రిమూర్తులను మండపేట నుంచి ప్రకటించనున్నారు. రాజమండ్ర ఎంపీ మార్గాని భరత్ కు రాజమండ్ర అర్బన్ కేటాయిస్తున్నారు. ఈ రెండు సీట్లు ప్రస్తుతం టీడీపీ ఖాతాలో ఉన్నాయి. ప్రకాశం జిల్లాలో పెద్ద ఎత్తున మార్పులు చేస్తున్న జగన్ యర్రగొండపాలెం నుంచి తాటిపర్తి చంద్రశేఖర్ పేరు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఏలూరు ఎంపీ అభ్యర్థిగా విజయవాడలోని డీవీ మేనర్ హోటల్ యజమానుల కుటుంబం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీలో ఉండనున్నారు. ఎన్నారైగా ఉన్న ధనేకుల వెంకటేశ్వరరావు మనవడు ఇక్కడ టీడీపీ అభ్యర్థిగా ఖరారు అయ్యారు. వైసీపీ నుంచి బీసీ అభ్యర్థిని పోటీకి దింపనున్నారు. టీటీడీ బోర్డు సభ్యుడిగా ఉన్న మేరుసు నాగసత్యం పేరు వినిపిస్తోంది. ఆయన ఒక ఎలక్ట్రిక్ బసు కంపెనీ ఛైర్మన్ గా ఉన్నారు. యాదవ సామాజిక వర్గానికి ఏలూరు సీటు ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయం జరిగింది. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ప్రస్తుత మంత్రి కారుమూరు నాగేశ్వర రావు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. పూర్తిగా సామాజిక సమీకరణాలు, బీసీ వర్గాలకు ప్రాధాన్యత, గెలుపే ప్రామాణికంగా జగన్ ఈ మార్పులతో జాబితా ప్రకటన వెలువడే అవకాశం ఉంది.





రెండో జాబితా సిద్ధం చేసిన జగన్ : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులుగా రెండో జాబితాలో పలువురి పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను అనకాపల్లి నుంచి యలమంచిలికి పంవుతారని తెలుస్తోంది. అలాగే కొవ్వూరు (ఎస్సీ) ఎమ్మెల్యే, హోంమంత్రి తానేటి వనితను గోపాలవురం (ఎస్సీ)కి బదిలీ చేసే యోచనలో ఉంది. మంత్రి.. అమలావురం ఎమ్మెల్యే పినిపె విశ్వరూప్ ను తప్పిస్తారని అంటున్నారు. ఆ స్థానంలో అమలావురం ఎంపీ చింతా అనూరాధను బరిలోకి దించే అవకాశాలున్నాయి. మంత్రులు జోగి రమేశ్ (పెడన), అంబటి రాంబాబు (సత్తెనపల్లి)ను వేరే స్థానాలకు పంవుతారని ప్రచారం జరుగుతోంది. ఆలూరు ఎమ్మెల్యే, మంత్రి గుమ్మనూరి జయరాం స్థానాన్ని మార్చటం లేదా లోక్‌సభ అభ్యర్థిగా పంపే అవకాశం ఉంది. పిఠావురం ఎమ్మెల్యే పి.దొరబాబును తప్పించి కాకినాడ ఎంపీ వంగా గీతకు టికెట్ ఇవ్వొచ్చని తెలుస్తోంది. దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి



వేణుగోపాల్‌ను, అనంతవురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని లోక్‌సభకు పంపే అవకాశాలున్నాయి.

సీట్లు మార్పు తప్పదా : వీరితో పాటుగా సీట్లు మార్చే స్థానాల్లో పలువరి పేర్లు ప్రచారంలో ఉన్నాయి. శెట్టి ఫాల్గుణ (అరకు-ఎస్టీ), కన్నబాబురాజు (యలమంచిలి), గొల్లబాబూరావు (పాయకరావుపేట) పి.ఉమాశంకర్ గణేశ్ (నర్సీపట్నం), పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ (పత్తిపాడు), జ్యోతుల చంటిబాబు (జగ్గంపేట), తలారి వెంకటరావు (గోపాలవురం-ఎస్సీ), రక్షణనిధి (తిరువూరు-ఎస్సీ), సింహాద్రి రమేశ్‌బాబు (అవనిగడ్డ), మల్లాది విష్ణు (విజయవాడ సెంట్రల్), , కిలారి వెంకట రోశయ్య (పొన్నూరు), వి.వరప్రసాదరావు (గూడూరు), ఆర్థర్ (నందికొట్కూరు), సుధాకర్ (కోడుమూరు), వై.బాలనాగిరెడ్డి (మంత్రాలయం), వై.వెంకట్రామిరెడ్డి (గుంతకల్), తిప్పేస్వామి (మడకశిర), శ్రీధర్‌రెడ్డి (వుట్టపర్తి), కోనేటి ఆదిమూలం (సత్యవేడు), శ్రీనివాసులు (చిత్తూరు), వెంకటగౌడ (పలమనేరు)లను మార్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. జగన్ నిర్ణయాలపై ఉత్కంఠ కొనసాగుతోంది.

# ఉక్కు బాధితులకు అండగా ఉంటాం

**● తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ● జగన్ పాలనలో నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతింది ● దిగ్విజయంగా ముగిసిన యువగళం ● పాదయాత్రలో లోకేశ్‌తో కలిసి నడిచిన నారా భువనేశ్వరి, వసుంధర ● గాజువాక శివాజీనగర్ వద్ద యువగళం ఆవిష్కృతమైన ముగింపు ఘట్టం ● యువగళం సైనికులకు లోకేష్ కృతజ్ఞతాభినందనలు**

విశాఖపట్నం, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎట్టి పరిస్థితుల్లోనూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అంగీకరించబోమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. సోమవారం నారా లోకేష్‌ను విశాఖ ఉక్కు నిర్వాసితులు కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ భారతదేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం విశాఖ ఉక్కు. విశాఖ ఉక్కు ఇప్పటి వరకు రూ.40 వేల కోట్లను వివిధ పన్నుల రూపంలో కేంద్ర, రాష్ట్రాలకు చెల్లించిందని నారా లోకేష్ తెలిపారు. ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడివడి ఉన్న ఇలాంటి ప్రతిష్టాత్మకమైన సంస్థను ప్రైవేటీకరణ చేస్తుంటే కేసులకు భయపడి జగన్మోహన్‌రెడ్డి నోరు మెదపడం లేదు. కొందరు బడా పారిశ్రామికవేత్తలతో కుమ్మక్కయితే ఖాళీగా ఉన్న సుమారు 8వేల ఎకరాల భూములను అడ్డగోలుగా దోచుకునేందుకు జగన్ వ్యూహరచన చేశాడు. 5కోట్ల మంది ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి జగన్‌రెడ్డి కమీషన్ల కోసం, ప్లాంట్‌లో వాటాల కోసం ఆరాటపడడం అత్యంత దుర్మార్గం. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై పార్లమెంటులో మా గళాన్ని వినిపిస్తాం. నిర్వాసితులకు అన్యాయం జరగకుండా అవసరమైన చర్యలు చేపడతాం.విశాఖ ఉక్కు మనుగడకు అవసరమైన క్యాప్టివ్ మైన్స్, కాస్ట్ కటింగ్ వంటి అంశాలపై దృష్టిసారించి, రాష్ట్రప్రభుత్వం తరవున అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తామని నారా లోకేష్ తెలిపారు.

***జగన్ పాలనలో నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతింది :*** జగన్మోహన్‌రెడ్డి విధ్వంసక పాలనలో నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతిందని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. సోమవారం నాడు నారా లోకేష్‌ను కళాసీ సంఘ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ కరోనా సమయంలో పనుల్లేక వందలాది మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు చెందిన 3వేల కోట్ల రూపాయల నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారిమళ్లించింది. టీడీపీ పాలనలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అనేక పథకాలు అందించాం. జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ఈ పథకాలన్నీ రద్దు చేశాడు. టీడీపీ అధికారంలోకి వచ్చాక కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం. ఈఎస్ఐ, పీఎఫ్, గుర్తింవు కార్డులు, బీమా పథకాల అమలుకు చర్యలు చేపడతామని నారా లోకేష్ తెలిపారు.

లోకేష్‌ను కలిసిన జీవీఎంసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు : కాగా నారా లోకేష్‌ను జీవీఎంసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కలిశారు. గాజువాకలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో లోకేష్‌కి విద్యార్థులు స్వాగతం పలికారు.

***దిగ్విజయంగా ముగిసిన యువగళం :*** గాజువాక శివాజీనగర్ వద్ద యువగళం ఆవిష్కృఎతమైన ముగింవు ఘట్టం, కార్యకర్తల జయజయధ్వానాల నడుమ యువనేత లోకేష్ పైలాన్ ను ఆవిష్కరించారు. హాజరైన తల్లి నారా భువనేశ్వరి, నందమూరి వసుంధ రాదేవి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ అధ్యక్షుడు కిమిడి కళావెంకట్రావు, ఉభయగోదావరి జిల్లాల సమన్వయ కర్త ప్రత్తిపాటి వుల్లారావు, భరత్, మాజీమంత్రులు కొల్లు రవీంద్ర, అమర్ నాథ్ రెడ్డి, టిడి జనార్దన్, వంగలవూడి అనిత, ఎమ్మెల్యే వెలగవూడి రామకృఎష్ణ, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి, ఏలూరి సాంబశివరావు, మాజీ మంత్రి కోండ్రు మురళి, గాజువాక ఇన్ చార్జి పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాబు, జ్యోతుల నవీన్, తదితరులు హాజరయ్యారు. కార్యకర్తల నినాదాలు, బాణాసంచా మోతలతో పైలాన్ ఆవిష్కరణ ప్రాంతం దద్దరిల్లింది. జై తెలుగుదేశం, జయహో లోకేష్ నినాదాలతో పైలాన్ శివాజీనగర్ పైలాన్ ఆవిష్కరణ ప్రదేశం దద్దరిల్లింది. యువనేతపై అభిమానులు పూలవర్షం కురిపించారు.



పాదయాత్రలో లోకేశ్‌తో కలిసి నడిచిన నారా ***భువనేశ్వరి, వసుంధర :*** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర 226వ రోజు ఉత్సాహంగా సాగింది. విశాఖ క్యాంప్ సైట్ నుంచి సోమవారం పాదయాత్రను ప్రారంభించారు. లోకేశ్ వెంట తల్లి భువనేశ్వరి, అత్త వసుంధర ఇతర కుటుంబసభ్యులు కలిసి నడిచారు. గాజువాక అసెంబ్లీ నియోజకవర్గంలో పాదయాత్ర సాగింది. మధ్యాహ్నం అగ్రిగోల్డ్ బాధితులు, మీ సేవా నిర్వాహకులతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. కూర్మన్నపాలెం జంక్షన్ వద్ద సాయంత్రం స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ సమితి ప్రతినిధులతో భేటీ అయ్యారు. విశాఖ శివాజీనగర్‌లో పాదయాత్ర ముగింవు సందర్భంగా పైలాన్‌ను లోకేశ్ ఆవిష్కరించారు. ఈ ఏడాది జనవరి 27న



ప్రారంభమైన పాదయాత్ర 97 నియోజకవర్గాల్లో సాగింది. విజయనగరం జిల్లా భోగావురం మండలం పోలిపల్లిలో యువగళం విజయోత్సవ సభను టీడీపీ భారీ ఎత్తున నిర్వహించనుంది.

***యువగళం సైనికులకు లోకేష్ కృఎతజ్ఞతాభినందనలు :*** రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై ప్రజాచైతన్యమే లక్ష్యంగా ఈ ఏడాది జనవరి 27వతేదీన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంతనుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర 226రోజులు, 3132 కి.మీ.ల మేర అవిశ్రాంతంగా కొనసాగి విశాఖజిల్లా అగనంవూడి వద్ద దిగ్విజయంగా వూర్తయింది. ఈ సుదీర్ఘమైన మజిలీలో యువగళం పవిత్రయజ్ఞాన్ని ముందుకు నడిపించడంలో యువగళం కమిటీల పాత్ర అనిర్వచనీయం. అధికారపార్టీ సైకోలు ఎన్నో కవ్వింవు చర్యలకు పాల్పడినా సంయమనతో లక్ష్యాన్ని చేరుకునేందుకు సహకరించారు. యాత్ర కొనసాగుతున్న సమయంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రేయింబవళ్లు నా వెన్నంటే ఉంటూ సేవలందించారు. దాదావు ఏడాదిపాటు కుటుంబాలకు దూరంగా మీరు అందించిన సేవలు జీవితంలో మరువలేను. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ సాధించబోయే అప్రతిహతమైన విజయాలకు మన యువగళం వునాది వేసింది. మరో 3నెలల్లో చంద్రన్న నేతృఎత్వాన ఏర్పాటయ్యే ప్రజాప్రభుత్వం మీకు అండగా నిలుస్తుంది. చారిత్రాత్మకమైన యువగళం క్రతువులో భాగస్వాములైన ప్రధాన సమన్వయకర్త కిలారి రాజేష్, వివిధ కమిటీల సమన్వయకర్తలు, సభ్యులకు లోకేష్ కృఎతజ్ఞతాభినందనలు తెలిపారు.

## పార్టీ కోసం పనిచేసే బీసీలు బెజవాడలో చాలామంది ఉన్నారు

**● వాళ్ల కోసం స్వచ్ఛందంగా పనిచేస్తా ● ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన ఎంపీ కేశినేని నాని ● వేల కోట్లు వెనకేసుకున్నవాళ్లు బీసీలు కాదని పరోక్ష వ్యాఖ్యలు ● పేదవాళ్లయినా వ్యక్తిత్వం ఉంటే కాళ్లకు మొక్కుతానని వెల్లడి ● డిప్యూటీ మేయర్ గోగుల రమణ నిజాయతీకి ప్రతిరూపం అని కితాబు**

విజయవాడ ఎంపీ, టీడీపీ నేత కేశినేని నాని మరోసారి తన వ్యాఖ్యలతో చర్చకు అవకాశం ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడే బీసీలు విజయవాడలో చాలామంది ఉన్నారని, అలాంటి వారి గెలువు కోసం తానే స్వచ్ఛందంగా ముందుకువచ్చి పనిచేస్తానని కేశినేని నాని అన్నారు. కాల్ మనీ, సెక్స్ రాకెట్లో ఉన్నవాళ్లు, గూండాగిరీ చేసేవాళ్లు బీసీలు కాదని పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అక్రమంగా వేల కోట్లు వెనకేసుకున్నవాళ్లు బీసీలు కాదని స్పష్టం చేశారు. పేదవాళ్లయినా వ్యక్తిత్వం ఉన్నవాళ్లయితే వారి కాళ్లకు మొక్కుతానని తెలిపారు. బీసీలు అంటే నీతి నిజాయతీతో పనిచేసే వారు అని, అలాంటి వారిలో విజయవాడ డిప్యూటీ మేయర్ గోగుల రమణ ఒకరని కేశినేని నాని కొనియాడారు. గోగుల రమణ డిప్యూటీ మేయర్ గా నిజాయతీకి ప్రతిరూపంగా నిలిచారని పేర్కొన్నారు.



## భూములిచ్చిన నిర్వాసితులకు న్యాయమేది?



పార్వతీవురం, సూర్య బ్యూరో ప్రతినిధి : టిడ్కో గృఎహాల నిర్మాణంలో ఏపీ ప్రభుత్వం విఫలమైందని ఏపీ బిజెపి అధ్యక్షురాలు వురందేశ్వరి ఆరోపించారు. పార్వతీవురం మన్యం జిల్లా అడ్డావుశిల వద్ద టిడ్కో గృఎహాలను ఆమె పరిశీలించారు. జిల్లాలో ఒక్క లబ్ధిదారుడికి కూడా ఇల్లు అందలేదని విమర్శించారు. ఆడుదాం ఆంధ్రా అంటూ హడావుడి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వాస్తవానికి ప్రజలతో ఆడుకుంటోందని మండిపడ్డారు. జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టులకు భూములు ఇచ్చిన నిర్వాసితులకు న్యాయం జరగలేదని.. ల్యాండ్, శాండ్, మద్యం పేరుతో వైకాపా ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోందని వురందేశ్వరి ఆరోపించారు. పార్వతీవురం మండలం అడ్డవుశీల లో టిడ్కో ఇళ్ళను వురంధేశ్వరి పరిశీలించారు. టిడ్కో ఇళ్ళ ప్రాంతంలో నిషేధిత ప్రాంతం గా బోర్డు అక్కడ ఉండడాన్ని వురంధేశ్వరి చూసి న తరువాత వెంటనే అక్కడ ఉన్న హౌసింగ్ అధికారిని నిలదీశారు మీ ఉద్దేశ్యం ఏమిటి ఇలాంటి బోర్డు లు ఇక్కడ ఏర్పాటు చేయడం ఏంటి అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. టిడ్కో ఇళ్ళ కు సొమ్ము లు కట్టించుకుని టిడ్కో ఇళ్ళను ఇవ్వక, కనీసం ఇల్లు కట్టుకోవడానికి జాగా ఇవ్వలేదని బాదితులు హౌసింగ్ అధికారి ముందు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి వురంధేశ్వరి కి ఫిర్యాదు చేయడం తో ఆమె చలించి పోయారు. పేదల పట్ల మీ నిర్వాకం ఇదా అంటూ వైసీపీ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి వురంధేశ్వరి మీడియా తో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రజల పక్షాన రాజీలేని పోరాటం బిజెపి మాత్రమే చేస్తోంది. పంచాయతీ ల నిధులు దగ్గర నుంచి ఇసుక, లిక్కర్ మాఫియా పై కూడా పోరాటం బిజెపి మాత్రమే చేస్తోంది. కొందరు పాత్రికేయులు అడిగి న ప్రశ్నలకు సమాధానం గా బెయిల్ పైన ఉన్న విజయసాయిరెడ్డి పై చీఫ్ జస్టిస్ కు లిఖిత వూర్వకంగా తెలియ చేయడం జరిగింది. కార్యకర్తలు మనోభావాలు తెలుసు కోవడం కోసం పర్యటన చేస్తున్నా. పార్టీ ని బలోపేతం చేయడం తో పాటు రాజకీయ. అంశాల పై పార్టీ వైఖరిని ప్రజలకు వివరిస్తాం. 19జిల్లాలు పర్యటన పూర్తి చేయడం జరిగింది.

## సింగరేణి జి.వో.ను పునరుద్ధరించండి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :సింగరేణి పవర్ ప్లాంట్ మరియు మైన్స్ లలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ముఖ్యమంత్రిని హైదరాబాదులో కలుసుకొని ఒక వినతిపత్రం సమర్పించారు. 2009 నుంచి 2014 మధ్య తాను లోక్సభ సభ్యుడిగా ఉన్నానని , స్థానికులను కాంట్రాక్టు ఉద్యోగాలలో నియమించాలని జీవో తెప్పించానని గుర్తు చేశారు.. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ ఉత్తర్వులను ఉపసంహరించిందని పేర్కొన్నారు .అందువల్ల స్థానికులకు కాంట్రాక్టు ఉద్యోగాలు లేకుండా పోయాయని ఆరోపించారు .అందువల్ల తన విజ్ఞప్తినీ మన్నించి తిరిగి పవర్ ప్లాంట్ లో మరియు మైన్స్ లో స్థానికులకు కాంట్రాక్టు ఉద్యోగాలు ఇవ్వాలని గడ్డం వివేక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**● గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమాలు జరిగాయంటున్న సీఐడీ ● చంద్రబాబుపై కేసు ● ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు పిటిషన్**



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి :గత ప్రభుత్వ హయాంలో ఇసుక విధానంలో అనేక అక్రమాలు జరిగాయంటూ ఏపీ సీఐడీ విపక్ష నేత చంద్రబాబుపై కేసు నమోదు చేయడం తెలిసిందే. అప్పటి ప్రభుత్వ నిర్ణయాల వల్ల రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని సీఐడీ పేర్కొంటోంది. ఈ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ కోరుతూ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై హైకోర్టులో నేడు లంచ్ బ్రేక్ తర్వాత విచారణ జరిగింది. తదుపరి విచారణను హైకోర్టు రేపటికి వాయిదా వేసింది. అటు, ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులోనూ చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ నేడు హైకోర్టులో విచారణకు రానుంది.

## సి.పి.ఎస్ రద్దు నిర్ణయంపై పొరుగు రాష్ట్రంలో ఆనందహేళ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యత చేపట్టిన నాటి నుంచి తీసుకుంటున్న నిర్ణయాలు తెలుగు రాష్ట్రాలలో చర్చనీయాంశంగా మారాయి. రేవంత్ రెడ్డి పారదర్శక పాలన సాగించడానికి చేస్తున్న ప్రయత్నాలు, సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు, వివిధ సమస్యల పరిష్కారంపై దృఎష్టి సారించడం వంటి అంశాలు రెండు తెలుగు రాష్ట్రాలలోనూ ఆసక్తిని కలిగిస్తున్నాయి.తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఒక పని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉద్యోగులకు సంతోషాన్ని కలిగించింది. ఎంతో కాలంగా ఏపీ లో ఉద్యోగులు పోరాటం చేస్తున్నా పరిష్కారం కాని సమస్యకు, తెలంగాణాలో మాత్రం సీఎం రేవంత్ రెడ్డి చిటికెలో పరిష్కారం చేసి తెలంగాణా ఉద్యోగులకు సంతోషం కలిగించారు. దీంతో ఏపీ ఉద్యోగులు సీఎం అంటే రేవంత్ రెడ్డిలా ఉండాలి అని వారు అభిప్రాయం వ్యక్తం చేసేలా చేసింది.ఇంతకు రేవంత్ రెడ్డి ఏం చేశారు? ఆయన చేసిన పనికి ఏపీ ఉద్యోగులు ఏ విధంగా స్పందించారు అనేది ఆసక్తికరంగా మారింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంలో భాగంగా, కాంగ్రెస్ ఇచ్చిన హామీల కొనసాగింపులో భాగంగా అసెంబ్లీ వేదికగా గవర్నర్ తమిళి సై తన ప్రసంగంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామంటూ ప్రకటన చేశారు.ఈ ప్రకటనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగులు రేవంత్ రెడ్డిని మెచ్చుకుంటున్నారు. పెన్షన్ అనేది బిక్ష కాదు ,ఉద్యోగుల హక్కు అంటూ పేర్కొన్న ఏపీ ఉద్యోగులు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో సోమవారం పాలాభిషేకం నిర్వహించారు ఉద్యోగులు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నట్టు సీఎం జగన్ కూడా తన మాట నిలబెట్టుకోవాలంటూ ఉద్యోగులు కోరుతున్నారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
19 డిసెంబర్ 2023





## కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం : మంత్రి పొంగులేటి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అభివృద్ధి, సంక్షేమంపై రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిద్దిద్దటమే కాకుండా ప్రజలకు మెరుగైన సేవలందాలని అధికారులను కోరానన్నారు. అధికారులను వేధించటానికి సమీక్ష చేయలేదని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం.. ఫ్రెండ్లీ ప్రభుత్వమని అన్నారు. ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేసే అధికారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఆరు గ్యారంటీల అమలు లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. ఉద్యోగులపై ఎటువంటి కక్ష సాధింపు చర్యలు ఉండవని, ఎవరైతే ప్రజాధనం దోపిడీ చేశారో.. ప్రభుత్వ భూములు ఆక్రమించారో.. వాటన్నిటిపై సమీక్షలు చేసి సరిదాద్దుతామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీ నేతలు రంకెలేస్తున్నారని, ఇంకా అధికారంలోనే ఉన్నామని కలలు కంటున్నారని, భ్రమపడుతున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్ష పార్టీ నేతలకు చెబుతున్నా.. మీలా మాయమాటలు చెప్పం.. మీలా ప్రజలను మోసం చేయం.. ధనిక రాష్ట్రం తెలంగాణను గత ప్రభుత్వం కొల్లగొట్టింది.. ఖజానా ఖాళీ చేసింది.. అని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమని, ప్రజా రాజ్యమని, జర్నలిస్టులకు తప్పని సరిగా న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. సామాన్య ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. తెలంగాణలో ఇల్లు లేని వ్యక్తి ఉండకూడదన్నదే తమ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రాజెక్టుల నిర్మాణాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించబోతున్నామని, ధరణి పేరుతో జరిగిన దోపిడీని బట్టబయలు చేసి నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని, ధరణిని ప్రక్షాళన చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు

# కాంగ్రెస్‌లో కదన కుతూహలం

## రాష్ట్రం నుంచి సోనియాను పోటీ చేయించాలని ప్రతిపాదించిన ముఖ్యమంత్రి





**● తొలి పీఏసీ సమావేశంలో కీలక నిర్ణయాలు సోనియాకు , ఏఐసిసికి లేఖలు రాయాలని నిర్ణయం ● పార్లమెంట్ ఎన్నికలపై చర్చ ● ఇన్చార్జిల నియామకం ● నామినేటెడ్ పోస్టులు, కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై లోతుగా చర్చ ● డిసెంబర్ 28వ తేదీ నుంచి కార్యాచరణ ప్రారంభం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: వచ్చే లోక్సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన పీఏసీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పీఏసీ సమావేశం సోమవారం గాంధీభవన్ లో తొలిసారిగా జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా పార్లమెంట్ ఎన్నికలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ, ఆరు గ్యారెంటీల అమలుపై చర్చించారు. లోక్ సభ నియోజకవర్గాలకు ఇంఛార్జ్ లను నియమించారు. నామినేటెడ్ పదవుల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు.తెలంగాణ నుంచి సోనియా గాంధీని లోక్సభకు పోటీ చేయించాలని కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ తీర్మానం చేసింది. ప్రధానంగా 5 అంశాల ఎజెండాగా పీఏసీ సమావేశం సాగింది. ముందుగా కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకువచ్చి సంపూర్ణ మద్దతు పలికిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ఆహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, ఏఐసీసీ అగ్ర నేతలు, ప్రచారంలో పాల్గొన్న నాయకులు, ఇంచార్జ్‌గా పని చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరవున ధన్యవాదాలు చెవుతూ తీర్మానం చేశారు.గతంలో ఇందిరా గాంధీ మెదక్ నుంచి పోటీ చేశారని షబ్బీర్ అలీ గుర్తు చేసారు. సోనియాను తెలంగాణ నుంచి పోటీ చేయించాలని తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని తెలిపారు. మిగతా గ్యారెంటీల అమలుపై అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. గ్రామ సభలు నిర్వహించి అర్హులైన వారికి రేషన్ కార్డులు అందజేస్తామని చెప్పారు. మహిళలకు నెలకు రూ. 2500 భృతిపై ఈ నెల 28న చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు రూ. 4 వేల పెన్షన్ అమలు, విధివిధానాలపై చర్చిస్తున్నామని వెల్లడించారు ఈ నెల 28 నుంచి కొన్ని పథకాలకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం అవుతుందని చెప్పారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు 10 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేసి చూపిస్తాం అన్నారు.కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, ఏఐసీసీ అగ్ర నేతలు, ప్రచారంలో పాల్గొన్న నాయకులు, ఇంచార్జ్‌గా పని చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరవున ధన్యవాదాలు చెవుతూ తీర్మానం చేశారు. పార్లమెంట్ నియజక వర్గాల ఇంఛార్జిలను నియమించారు. సీఎం రేవంత్ రెడ్డికి చేవెళ్ల, మహబూబ్ నగర్ బాధ్యతలు అప్పగించారు. పొంగులేటి-ఖమ్మం , నల్గొండ- ఉత్తమ్, కరీంనగర్-పొన్నం కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ వ్యవహారం ఇంచార్జి ,ఏఐసీసీ కార్యదర్శి లకు అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయించారు. తెలంగాణ ఇచ్చిన తల్లిగా సోనియాగాంధీని రాష్ట్రం నుంచి పోటీ చేయించి గెలిపించడం ద్వారా కానుకగా ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశంలో ప్రతిపాదించారు. సభ్యులంతా ఆమోదం తెలపడంతో ఏకగ్రీవంగా తీర్మానం జరిగింది. పరిమితితో నిమిత్తం లేకుండా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తరహాలో పథకాలను అమలు చేయాలని నిర్ణయించారు .అదేవిధంగా పార్టీ కోసం కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులను ఇవ్వడం ద్వారా న్యాయం చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్రావు ఠాక్రే అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, పిఎసి సభ్యులు సంపత్ కుమార్ శేషశయనా రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి , మధు యాష్కి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదుకు రాష్ట్రపతి రాక

**● ద్రౌపతి ముర్ముకు సాగర స్వాగతం ● పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, అధికారులు ● ఐదు రోజులపాటు రాష్ట్రపతి నిలయంలో బస**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఐదు రోజుల శీతాకాల విడిది నిమిత్తం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ సాయంత్రం హైదరాబాద్ కు చేరుకున్నారు. బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, అధికారులు ఆమెకు సాదర స్వాగతం పలికారు. ఐదు రోజులపాటు ఆమె బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారు. భూదాన్ పోచంపల్లి కూడా సందర్శిస్తారు. ఈ సందర్భంగా ఆమె సందర్శకులను కూడా కలుసుకుంటారు.

## సీఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ

### మిడ్ మానేరు ముంపు బాధితులను ఆదుకోవాలని వినతి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సోమవారం నాడు బహిరంగ లేఖ రాశారు. లేఖలో ఆయన ఏం పేర్కొన్నారంటే.. మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించడం అభినందనీయం. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న మిడ్ మానేరు బాధితుల సమస్యలను బండి సంజయ్ లేఖలో ప్రస్తావించారు. ఒక్కో బాధిత కుటుంబానికి ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల 4 వేలు చెల్లించాలి. నీలోజిపల్లి నుంచి నందిగామ, ఆగ్రహారం వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌ను, స్కిల్ డెవలప్ మెంట్ కాలేజీని ఏర్పాటు చేయండి. అర్హత లేకున్నా మిడ్ మానేరు ముంపు ప్యాకేజీ పరిహారం తీసుకున్న రాజ్యసభ సభ్యులు సంతోష్ రావుతో పాటు మాజీ సీఎం కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలి. తక్షణమే సంబంధిత శాఖ మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేయాలి. త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణలో ప్రజా అకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తూ, ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేయాలి అని బండి సంజయ్ సూచించారు.

# పల్లె పోరుకు కసరత్తు



**● సన్నద్ధమవుతున్న ఎన్నికల కమిషన్ ● కలెక్టర్లకు ఆదేశాలు జారీ ● జనవరి మొదటి వారంలో నిర్వహించే ఛాన్స్ ● మొత్తం 12, 769 పంచాయతీలకు ఎన్నికలు ● మరో 224 గ్రామపంచాయతీల ఏర్పాటు ఫైలు గవర్నర్ వద్ద పెండింగ్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఇప్పటికే తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. త్వరలో పార్లమెంటుకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. అయితే ఈ లోపే తెలంగాణ రాష్ట్రంలో మరో ఎన్నికలకు గడువు సమీపిస్తున్నది. కౌంట్ డౌన్ ప్రారంభమైంది.తెలంగాణలో గ్రామ సంగ్రామం మొదలుకానుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నది. వచ్చే ఏడాది మొదట్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లుచేస్తోంది. దీని కోసం జిల్లా కలెక్టర్లు, అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.ఇప్పుడిప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేడి ముగిసింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు జరిగి పాలనపై దృష్టి సారించింది. రేపో, మాపో మంత్రి వర్గ విస్తరణ ఉంటుందంటూ వార్తలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ పోరు ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి స్థానిక సంస్థల ఎన్నికలపై పడింది. ఈ ఎన్నికలను వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో త్వరలోనే గ్రామ సంగ్రామం మొదలుకానుంది. వచ్చే ఏడాది జనవరి 31తో గ్రామీణ స్థానిక సంస్థల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది. ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని తెలుస్తోంది. అయితే తెలంగాణలో 224 కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించినప్పటికీ ఆ ఫైలు గవర్నర్ ఇంకా ఆమోదముద్ర వేయలేదు. ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే గవర్నర్ ఆ ఫైలుపై సంతకం పెడితే మొత్తంగా 12,993 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయి.పంచాయతీరాజ్ చట్టం - 2018 ప్రకారం ప్రస్తుత పంచాయతీల పాలకవర్గం పదవీకాలం 2024 జనవరి 31తో ముగుస్తుంది. 2019లో జనవరి 1వ తేదీన ఈ ఎన్నికల కోసం నోటిఫికేషన్ జారీ అయ్యింది. మూడు దశల్లో జనవరి 21, 25, 30 తేదీల్లో ఎన్నికలు జరిగాయి. ఈసారి డిసెంబర్ చివరి వారంలో ఎస్ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా ప్రస్తుత పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగియ డానికి మూడు నెలల ముందే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. కానీ ఈ సారి అసెంబ్లీ ఎన్నికల హడావిడి ఉండటంతో ఈ ప్రక్రియ కాస్త ఆలస్యమైంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘానికి అందజేసింది. ఇప్పటికే గ్రామ కార్యదర్శులు ఉత్తర్వులకు అనుగుణంగా సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లకు సంబంధించిన వివరాలను అందజేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నియామకం, పోలింగ్ సహా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లకు ఎస్ఈసీ కార్యదర్శి ఎం.అశోక్ కుమార్ డిసెంబర్ 4వ తేదీన ఆదేశాలు జారీ చేశారు. 2019లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ప్రకారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు పదేళ్ల పాటు అమల్లో ఉంటాయి. అయితే కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల కొనసాగింపు, మార్పుపై ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. అయితే ఇవే రిజర్వేషన్లు కొనసాగిస్తే గత ఎన్నికల సమయంలో ఉన్న రిజర్వేషన్లే అమల్లో ఉంటాయి.

## తప్పు లేదంటూ కప్పిపుచ్చుకుంటే చూస్తూ ఊరుకోం

**● ఎల్ అండ్ టీ ప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ హెచ్చరిక ● మేడిగడ్డ బ్యారేజీ పనులపై సమీక్షా సమావేశం**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎల్ అండ్ టీ ప్రతినిధులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పనులకు సంబంధించి ఆయన సచివాలయంలో ఎల్ అండ్ టీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతిపెద్ద ప్రాజెక్టులో ఇంత నాసిరకంగా, ఇంత నాణ్యత లేకుండా ఎలా పనులు చేశారని నిలదీశారు. ఏదో ఒక లేఖను అధికారికి ఇచ్చి మా తప్పిదం లేదంటూ మీరు కప్పివుచ్చే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని వారిని హెచ్చరించారు. ప్రజాధనాన్ని వృథా చేసి ప్రాజెక్టు కుంగుబాటుకు కారణమైన ఎవరినీ తాము వదిలేది లేదని స్పష్టం చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు ఘటనపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్నారం బ్యారేజీ, సుందిళ్ల బ్యారేజీలను కట్టిన ఏజెన్సీలనూ పిలిచి మాట్లాడాలని, తప్పు చేసిన వారు తప్పించుకోవాలని చూస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు

# పరిశ్రమల వెల్లువ

**● రాజధాని శివార్లలో నూతన పారిశ్రామిక వాడలు ● భూసేకరణకు ముఖ్యమంత్రి ఆదేశం ● అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం ● అధికార వికేంద్రీకరణ లక్ష్యం ● ఇబ్బంది లేకుండా భూసేకరణ చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశాలు ● సమీక్ష సమావేశంలో సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి, ఉన్నతాధికారులు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: నూతన పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేసేందుకై ఔటర్ రింగ్ రోడ్ కు బయట, రీజినల్ రింగ్ రోడ్ కు లోపల 500 నుండి 1000 ఎకరాల మేరకు భూములను గుర్తించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇవికూడా, విమానాశ్రయాలకు, జాతీయ రహదారులు, స్టేట్ రహదారులకు 50 నుండి 100 కిలోమీటర్ల దూరంలోపే ఉండాలని అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి పై సోమవారం డా.బీ.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలసి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పరిశ్రమలకై సేకరించే భూములు, బంజరు భూములై ఉండడంతోపాటు సాగుకు యోగ్యంకాని కానివిగా ఉండాలని స్పష్టం చేశారు. దీనివల్ల, రైతులకు నష్టం కలుగకుండా ఉండడంతోపాటు కాలుష్యం తక్కువగా ఉండి, అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేవిధంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు రాష్ట్రంలో పరిశ్రమలకు కేటాయించిన భూములు, ఆ భూములను పారిశ్రామిక అవసరాలకు కాకుండా ఉపయోగిం చకుండా ఉన్న భూములపై పూర్తి వివరాలు అందచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పారిశ్రామిక వికేంద్రీకరణకు ప్రాధాన్యత నిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు అనేక కంపెనీలకు పెద్ద ఎత్తున భూములను కేటాయించారు. ఆభూముల్లో ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు చేశారు? వాటి ప్రస్తుత పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై పూర్తి నివేదిక సమర్పించాలని సి.ఎం అధికారులను ఆదేశించారు.కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత నివ్వాలని, హైదరాబాద్ లోని నాచారం, జీడిమెట్ల, కాటేదాన్ తదితర పారిశ్రామిక వాడల విషయంలో ప్రత్యామ్నాయాలను సూచించాలని పేర్కొన్నారు. బల్క్ డ్రగ్ ఉత్పత్తుల కంపెనీల ఏర్పాటుకు చేపట్టాల్సిన చర్యలపై మధ్య ప్రాచ్య, యూరోపియన్ దేశాలలో అమలులో ఉన్న విధానాలపై అధ్యయనం చేయాలని కోరారు. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలైన తొమ్మిది జిల్లాల్లో ప్రభుత్వ, నిరుపయోగ, భంజరు భూములను గుర్తించి పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. ఇవి నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలన్నారు. దీనివల్ల, ఆయా భూములకు ధరలు కూడా తక్కువగా ఉండడంతోపాటు భూసేకరణకు రైతులు కూడా సహకరిస్తారని తెలియజేసారు. పరిశ్రమలకు థర్మల్ విధ్యుత్ వినియోగం కాకుండా సోలార్ పవర్ ను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామాలను మోడల్ గ్రామాలుగా అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యతనిస్తూ తగు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఈసందర్భంగా బాలానగర్ లోని ఐడీపీఎల్ భూముల పరిస్థితిపై సి.ఎం ఆరా తీశారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ కృష్ణ భాస్కర్, సి.ఎం.ఓ అధికారులు శేషాద్రి, శివధర్ రెడ్డి, షా-నవాజ్ కాసీం తదితరులు హాజరయ్యారు.

## 17 లోక్‌సభ స్థానాలకు కాంగ్రెస్ ఇంఛార్జుల నియామకం

**● అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన వారికి బాధ్యతలు ● సీఎం రేవంత్ రెడ్డితో సహా పలువురు మంత్రులకు బాధ్యతలు ● మల్లు భట్టి, పొన్నం, దామోదర సహా పలువురికి బాధ్యతలు**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రానున్న లోక్ సభ ఎన్నికలకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జులను ప్రకటించింది. రాష్ట్రంలోని 117 లోక్ సభ నియోజకవర్గాలకు ఆ పార్టీ ఇంఛార్జులను నియమించింది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన వారికి బాధ్యతలను అప్పగించింది. ఇందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా పలువురు మంత్రులకు బాధ్యతలు అప్పగించింది. చేవెళ్ల, మహబూబ్ నగర్ నియోజకవర్గాలు - రేవంత్ రెడ్డి, సికింద్రాబాద్, హైదరాబాద్ - మల్లు భట్టి విక్రమార్క, నాగర్ కర్నూలు - జూపల్లి కృష్ణారావు, నల్గొండ - ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి - కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వరంగల్ - కొండా సురేఖ, మహబూబాబాద్, ఖమ్మం - పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అదిలాబాద్ - సీతక్క, పెద్దపల్లి - దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ - పొన్నం ప్రభాకర్, నిజామాబాద్ - జీవన్ రెడ్డి, జహీరాబాద్ - పీ సుదర్శన్ రెడ్డి, మెదక్ - దామోదర రాజనర్సింహ, మల్కాజిగిరి తుమ్మల నాగేశ్వర రావు

## ఇరవై ఏళ్ళు ఒక లెక్కా.. ఇప్పుడు ఒక లెక్కా

### అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాం : మంత్రి కోమటి రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: పేదవారి కన్నీరు తుడిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇరవై ఏళ్ళు ఒక లెక్కా.. ఇప్పుడు ఒక లెక్కా.. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామన్నారు. నల్గొండలో గుండాయిజం, రౌడీయిజం లేకుండా చేస్తానన్నారు. 24/7 నల్గొండ ప్రజలకి అందుబాటులో ఉంటా. మీరు ఎప్పుడైనా మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని నా 4 నెంబర్ క్వార్టర్‌కు, సెక్రెటరేట్‌లో 5వ ఫ్లోర్‌లోని నా ఆఫీస్‌కు రావొచ్చు. రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి నిరుపేదకి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తాం స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతీ సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. బెల్ట్ షాపులను ముయిస్తామని గంజాయి గ్యాంగుల ఆట కట్టిస్తామన్నారు. ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఈ నెల చివర్లో మరో రెండు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పారు. నల్గొండ జిల్లాను సుభిక్షంగా మారుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

**తెలంగాణ ప్రభుత్వం**
ఇంజనీర్ ఇన్ చీఫ్ వారి కార్యాలయం, మిషన్ భగీరథ, హైదరాబాద్
**టెండరు ప్రకటన**
నిట్ నెం. AE/DEE/MB/RR&VKB/CE IX/Tenders/01/2023-24, తేది: 15-12-2023
పని పేరు: బన్యన్ ట్రీ రిట్రీట్ (గేటెడ్ కమ్యూనిటీ) మరియు M/s BTR గ్రీన్స్ & BTR సెరినిటీ (గేటెడ్ కమ్యూనిటీ) తూమలూరు(గ్రా॥), మహేశ్వరం (మం॥), రంగారెడ్డి జిల్లా శ్రీశైలం సెగ్మెంట్‌కు బల్క్ వాటర్ కనెక్షన్లను అందించడానికి పైప్‌లైన్ వేయడం. అంచనా వ్యయం (రూ. లక్షలలో) 103.40 లక్షలు. టెండర్ డాక్యుమెంట్స్ 22-12-2023 నుండి 06-01-2024 మ॥ 3.00 గం॥ల నుండి ఈ-ప్రొక్యూర్‌మెంట్ tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో లభించును. టెండర్‌లు 06-01-2024 మ॥ 3.30 గం॥ల వరకు స్వీకరించబడును. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 06-01-2024 మ॥ 4.00 గం॥లు. ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది: 09-01-2024 ఉ॥ 11.30 గం॥లు. సంప్ర॥ నెం.9100122249/7995660531. ఇతర వివరములను tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
O/o CE-IX, MB, Hyd
DIPR.RO.No.2295-DP/CL/Advt/1/2023-24, Dt : 18-12-2023

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్**
GHMC
EE సర్కిల్, బేగంపేట్, సికింద్రాబాద్ జోన్,
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.35/EE-30/SDZ/GHMC/2023-24, తేది: 18-12-2023
పని పేరు: 1. బేగంపేట సర్కిల్-30లోని వార్డు నెం 149- బేగంపేట, సికింద్రాబాద్ జోన్, GHMC - 1 పనికి జనవరి 2024 నుండి మే 2024 వరకు వాహనం, లేబర్‌లు మరియు మెటీరియల్‌తో తక్షణ మరమ్మతు బృందాన్ని (ఐఆర్‌టి) అందించడం. సుమారు అంచనా వ్యయం లక్షలలో: 9.55 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం/సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం: 19-12-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి 29-12-2023 ఉ॥ 11.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: E.E., సర్కిల్-30, జిహెచ్ఎంసి, బేగంపేట్, సికింద్రాబాద్ జోన్, సెల్ నెం.9849906750/7331181426. మరిన్ని వివరాలను e-Procurement @ https://tender.telangana.gov.inలో చూడవచ్చు .
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట్, GHMC
DIPR.RO.No.8759-PP/CL/Advt/1/2023-24 , Dt : 19-12-2023

డిసెంబర్ 11 వ తేదీన కర్ణాటక రాష్ట్రం బెలగావి జిల్లాలో వంతమూరి గ్రామానికి చెందిన ఒక మహిళపై కొంతమంది దాడిచేసి నగ్నంగా ఊరేగించి ఎలక్ట్రిక్ స్తంభానికి కట్టివేసిన సంఘటనను గౌరవ కర్ణాటక హైకోర్ట్ తీవ్రంగా తప్పు పడుతూ సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. మహిళ మాన రక్షణకు మట్టు వారు వారెవరూ మానవత్వంతో స్పందించకుండా ఎవరూ ముందుకు రాని పరిస్థితి దయనీయం. చట్టంపట్ల నిందితులకు భయం లేదని ఈ సంఘటన బట్టి తెలుస్తుంది. “ ఇలాంటి సమాజంలో బతకడం కంటే చావడం మేలు అనే స్థితి రాకుండా చూసుకోవాలి “ అని ధర్మాసనం అభిప్రాయపడింది. మహిళా కమిషన్ , మానవ హక్కుల కమీషన్ చేపట్టిన దర్యాప్తు వివరాలతో నివేదిక ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఇటువంటి సంఘటనలు వింటే మనం ఆధునిక సమాజంలో జీవిస్తున్నామా ? ఇంకా ఆటవిక సమాజంలో ఉన్నామా ? అనే సందేహం కలుగక మానదు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ, అంతరిక్షం మరియు సాంకేతికతలో అగ్రగామిగా ఉన్న పరిస్థితులలో మహిళలపై హింసకు పాల్పడటం మానవ జాతికే కళంకం. మహిళల హక్కులను దెబ్బతీసే ఇటువంటి ఘటనలు సమాజానికి హానికరం. భారత రాజ్యాంగం అధికరణం 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానమని ఆర్టికల్ 15 ప్రకారం కుల, మత, లింగ వివక్షతకు తావులేదని, అలాగే ఆర్టికల్ 21 ప్రతీ ఒక్కరికీ జీవించే హక్కు కలిగి ఉంటారని చెబుతుంది. కన్నార్పకుండా చూడడం, సైగలు చేయడం, తాకడం

## లైంగిక దాడులను ఆపలేమా?

లేదా అసభ్య కరమైన వ్యాఖ్యానాలు చేయడం వంటి ‘సెక్స్’ పరమైన అనుచితమైన ప్రవర్తనను లైంగిక వేధింపులు అని వ్యవహరించ వచ్చు. ఎవరైనా స్త్రీపై దాడి చేసినా లేదా నేరపూరిత బలాన్ని ప్రయోగించినా లేదా ఆమెను నగ్నంగా ఉండేలా బలవంతం చేయాలనే ఉద్దేశ్యంతో లేదా అటువంటి చర్యకు సహకరించే వ్యక్తులు శిక్షార్హులు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 354 అనేది మహిళల గౌరవం మరియు నిరాడంబరతను కాపాడేందుకు ఉద్దేశించిన కీలకమైన చట్టపరమైన నిబంధన. ఒక మహిళ నమ్రతను ఆగ్రహానికి గురిచేసే ఉద్దేశ్యంతో ఆమెపై దాడి లేదా నేరపూరిత బలాన్ని ఉపయోగించడంపై ఇది జరిమానా విధిస్తుంది. లింగ-ఆధారిత నేరాల నుండి మహిళలను రక్షించడానికి మరియు సమాజంలో వారి హక్కులు మరియు గౌరవాన్ని నిలబెట్టడానికి న్యాయ వ్యవస్థ యొక్క నిబద్ధతను ఈ విభాగం ప్రతిబింబిస్తుంది. ఎవరైనా స్త్రీపై దాడి చేసినా లేదా నేరపూరిత బలాన్ని ప్రయోగించినా లేదా ఆమెను నగ్నంగా ఉండేలా బలవంతం చేయాలనే ఉద్దేశ్యంతో లేదా అటువంటి చర్యకు సహకరించే వ్యక్తికి మూడు సంవత్సరాల కంటే తక్కువ కాకుండా పొడిగించబడే కాలానికి గాని వివరణతో కూడిన జైలు శిక్ష విధించబడుతుంది. ఏడు సంవత్సరాల వరకు, మరియు జరిమానా కూడా విధించబడుతుంది. ఇది నాన్ బెయిలబుల్ మరియు గుర్తించదగిన నేరం. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వార్షిక నివేదిక 2022లో ఒక బాధాకరమైన విషయాన్ని వెల్లడించింది. 2022 సం.లో భారతదేశంలో మహిళలపై నేరాలు 4% పెరిగాయని తెలిపింది. ఇందులో భర్తలు మరియు బంధువుల క్రూరత్వం, అపహరణలు, దాడులు మరియు అత్యాచారాలు ఉన్నాయి. ఈ నివేదిక మహిళలపై నమోదైన నేరాలలో గణనీయమైన పెరుగుదలను వివరించింది, 2020లో 3,71,503 కేసుల నుండి 2022లో 4,45,256 కేసులు పెరిగాయి. 2021నాటి 4,28,278 కేసులతో పోలిస్తే, 2022 గణాంకాలు పెరిగాయి. భారతీయ శిక్షాస్మృతి ప్రకారం మహిళలపై నేరాలలో గణనీయమైన నిష్పత్తిలో ‘భర్త లేదా అతని బంధువుల ద్వారా క్రూరత్వం 31.4 శాతం, మహిళల కిడ్నాప్ మరియు అపహరణ 19.2 శాతం ఆమె నిరాడంబరతకు ఆగ్రహాన్ని కలిగించే ఉద్దేశ్యంతో మహిళలపై దాడి 18.7 శాతం, మరియు అత్యాచారాలు 7.1 శాతంగా నమోదయ్యాయి. ప్రతి లక్ష మంది మహిళలపై నేరాల రేటు 2021లో 64.5 నుండి 2022లో 66.4కి పెరిగింది. 2022లో మొత్తం 31,516 అత్యాచార కేసుల్లో గరిష్టంగా రాజస్థాన్‌లో 5,399, ఉత్తరప్రదేశ్ (3,690), మధ్యప్రదేశ్ (3,029), మహారాష్ట్ర (2,904), హర్యానా (1,787) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. లక్ష మంది మహిళలకు నమోదైన నేరాల రేటు 2021లో 64.5తో పోలిస్తే 2022లో 66.4గా ఉంది. ఢిల్లీలో మహిళలపై 14,158 నేరాలు నమోదయ్యాయి, ముంబైలో అత్యధికంగా 80.6% ఛార్జిషీట్ రేటుతో 6,176 కేసులు నమోదయ్యాయి, బెంగళూరులో 74.2% ఛార్జిషీట్ రేటుతో 3,924 కేసులు నమోదయ్యాయి. ఐ పి సి , ప్రత్యేక మరియు స్థానిక చట్టాల కింద మహిళలపై నేరాలకు సంబంధించి ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 65,743 కేసులు నమోదయ్యాయి, మహారాష్ట్రలో 45,331 కేసులు నమోదయ్యాయి మరియు రాజస్థాన్‌లో 45,058 కేసులు నమోదయ్యాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (యన్ ఎఫ్ హెచ్ యస్) యొక్క ఐదవ రౌండ్ ప్రకారం, భారత ప్రజానీకంలో ఒక ప్రముఖ భాగం భర్తను సమర్థిస్తుంది. సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లడం, అత్తమామలను అగౌరవపరచడం మరియు భర్త విధేయతను అనుమానించడం వంటి కారణాలతో భార్యను కొడుతున్నారు. ఇవి చటారీత్యా నేరం.

మన దేశంలోనే కాదు.. యు యన్ ఊమెన్ నివేదిక ప్రకారం 2022లో, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 48,800 మంది మహిళలు మరియు బాలికలు వారి సన్నిహిత భాగస్వాములు లేదా ఇతర కుటుంబ సభ్యులచే చంపబడ్డారు. ప్రపంచవ్యాప్తంగా, 6 శాతం మంది మహిళలు తమ భర్త లేదా భాగస్వామి కాకుండా వేరొకరి నుండి లైంగిక హింసకు గురయ్యారని నివేదించారు. ప్రపంచవ్యాప్తంగా 15-19 సంవత్సరాల వయస్సు గల పదిహేను మిలియన్ల కౌమార బాలికలు బలవంతపు సెక్స్‌ను అనుభవించారు.

లైంగిక వేదింపులు జరుగుతున్నప్పుడు కొంత మంది మహిళలు మౌనంగా భరిస్తున్నారు. లోలోపల వారు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. బయటకు చెబితే లేనిపోని ఇబ్బందులు ఎదురవుతాయేమో అని భయపడుతున్నారు. మహిళలు భయం వదలి ఫిర్యాదు చేసే స్థాయికి రావాలి. మహిళల పట్ల గౌరవం కలిగి ఉండాలని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. అశ్లీల చలన చిత్రాలు, ఇంటర్నెట్ సైట్‌లను నిషేధించాలి. చట్టపరమైన శిక్షలు గురించి అవగాహన కలిగించాలి. అత్యాచారాలు చేసినవారికి వేగంగా శిక్ష పడాలి. సామాజిక మార్పు రానంత వరకు ఇటువంటివి జరుగుతూనే ఉంటాయి. అందరం మంచి సమాజం నిర్మించడంలో భాగస్వాములం కావాలి.

# ముందస్తు ఎన్నికలకు నగారా మోగబోతోందా..?

బి. వెంకట రమణ
94407 40015

■ మూడు రాష్ట్రాల్లో విజయంతో గెలుపు ధీమాలో కమలనాథులు ■ ఏప్రిల్ - మేలో జరగాల్సిన ఎన్నికలను మరింత ముందుకు? ■ పార్లమెంట్‌తోనే ఏపీ ఎన్నికలు ఉంటాయని సజ్జల కామెంట్లు ■ ఫిబ్రవరి నాటికి పనులన్నీ పూర్తి చేసుకోవాలంటూ జగన్ సూచనలు ■ అటు జనసేన - టీడీపీలు సైతం కేడర్‌ని అప్రమత్తం చేస్తున్నాయి

దేశంలో ముందస్తు ఎన్నికలకు నగారా మోగబోతోందా..? నేతల వరుస కామెంట్లు ఇందుకు బలం చేకూరుస్తున్నాయా? ఢిల్లీలో పరిణామాలు వేగంగా మారుతుండడంతో ఏదో జరుగుతోందన్న టాక్ అయితే మొదలైంది. దేశ వ్యాప్తంగా అయిదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యాయి. మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించింది. దీంతో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. పార్లమెంట్ కు ఏప్రిల్ - మేలో జరగాల్సిన ఎన్నికలను ముందస్తుగా నిర్వహించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే పార్లమెంట్ తో పాటుగా ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. పార్లమెంట్ తో ఏపీ ఎన్నికలు ఉంటాయని ఇప్పటికే సజ్జల స్పష్టత ఇచ్చారు. దీంతో..రాజకీయంగా ఉత్కంఠ మొదలైంది. ఏపీ సీఎం జగన్.. ప్రధాని, హోంమంత్రితో వరుస భేటీలతో ఈ అనుమానాలు ఇంకింత బలపడుతున్నాయి. ఎందుకంటే ఆర్నెళ్లలో ఏపీ సీఎం జగన్.. మూడుసార్లు ప్రధానితో భేటీ అయ్యారు. దీంతో ముందస్తు కోసమేనా ఈ మీటింగ్ అన్న డౌట్లు ఉన్నాయి. జనసేనాని సైతం ముందస్తుపై కామెంట్లు చేశారు. మోదీ, అమిత్ షాలతో ఏపీ సీఎం జగన్ తాజాగా సమావేశమయ్యారు. పైకి పెండింగ్ నిధులు, విభజన హామీలు అని చెప్పినా లోపల ఇష్యూ మాత్రం వేరు అని అంటున్నారు. ఆర్నెళ్లలో మూడుసార్లు పీఎంతో జగన్ భేటీ కీలక చర్చకు దారి తీస్తోంది. లేటెస్ట్ గా జరుగుతున్న భేటీ మాత్రం.. కేంద్ర పెద్దలే జగన్‌ను పిలిపించుకున్నారన్న టాక్ ఉంది. జగన్ అపాయింట్ మెంట్ తీసుకుని ఢిల్లీ వెళ్లింది కాదంటున్నాయి వైసీపీ వర్గాలు. ఈ ఏడాది డిసెంబర్ లేదా వచ్చే ఏడాది జనవరిలో ముందస్తు ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనతోనే సీఎం జగన్‌తో ప్రధాని మోదీ, అమిత్‌షా చర్చించేందుకు పిలిపించుకున్నారన్న టాక్ ఉంది. షెడ్యూల్ ప్రకారమైతే వచ్చే ఏడాది ఏప్రిల్, మే నెలల్లో ఏపీకి, అలాగే లోక్ సభ ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే ముందస్తుకు వెళ్తే ఎలా ఉంటుందన్న ఉద్దేశం తోనే చర్చలు జరిగినట్లు చెబుతున్నారు. తాజాగా జరిగిన అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ మూడు రాష్ట్రాల్లో గెలిచింది. గెలుపు జోష్ లో ఉన్న బీజేపీ ఇక కేంద్రంలో అధికారం నిలబెట్టుకొనే వ్యూహాలకు పదును పెడుతోంది. ఈ జోష్ తగ్గకముందే ఎన్నికలకు వెళ్లటం ద్వారా ప్రయోజనం ఉంటుందని భావిస్తోంది. తెలంగాణలోనూ గతం కంటే బీజేపీ పుంజుకుంది. ఉత్తరాదిన దాదాపు కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు అయింది. దక్షిణాదిన ప్రస్తుతం



రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఈ లెక్కలు..మారుతున్న సమీకరణాల వేళ ముందస్తు దిశగా బీజేపీ అగ్రనాయకత్వం అడుగులు వేస్తున్నట్లు సమాచారం అందుతోంది

ఈ క్రమంలోనే ముందస్తుకు రెడీగా ఉండాలని ఇటీవలే నేతలకు అలర్ట్ చేస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. లోక్‌సభకు ముందస్తుగానే ఎన్నికలు జరుగుతాయని, ఈ ఏడాదే జరిగినా ఆశ్చర్యం లేదని బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ గత నెలలోనే చెప్పుకొచ్చారు. బిహార్ లో అభివృద్ధి పనులను వేగంగా జరపాలని అధికారులకు ఆదేశించారు. బీజేపీ నేతలు మాత్రం ముందస్తుపై పైకి కొట్టి పారేస్తున్నా లోలోపల ఏదో జరుగుతోందన్న వాదనైతే ఉంది. అంతే కాదు ఏపీలో పవన్ కల్యాణ్ ఇప్పటికే మూడునాలుగు సార్లు ముందస్తు ఎనికలు వస్తాయంటూ మాట్లాడారు. ఇది ఎక్కడైనా లీక్ అయిందా. పవన్ కు సమాచారం ఉందా%ాా% అందుకే ఎలక్షన్లకు ఏడాది టైమ్ ఉన్నా.. వారాహి యాత్ర చేపట్టారా అన్న చర్చ కూడా వినిపిస్తోంది.నిజానికి ఈ నాలుగేళ్లలో జగన్ పాలన అంతా అవినీతి, కుంభకోణాల మయం అంటూ ఇటీవలే అమిత్ షా, జేపీ నడ్డా ఆరోపించారు. జగన్ సర్కార్ పై బీజేపీ అగ్ర నేతలు డైరెక్ట్ అటాక్ చేయడం అదే తొలిసారి. మహాజన్ సంపర్క్ అభియాన్ సభకు విశాఖ, శ్రీకాళహస్తిలో నిర్వహించిన సమయంలో ఈ కామెంట్స్ చేశారు. అయితే ఆ వెంటనే సీఎం జగన్ ను ఢిల్లీ పిలిపించుకోవడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకే దారి తీసింది. ఇటీవలే చంద్రబాబు కూడా అమిత్ షా, నడ్డాతో సమావేశమ య్యారు. 2019 తర్వాత చంద్రబాబును దగ్గర తీసుకోని అమిత్ షా ఇటీవలే అపాయింట్ మెంట్ ఇవ్వడం.. చర్చలు జరపడం జరిగిపోయాయి. ఏం మాట్లాడా

రన్న విషయం బయటకు చెప్పకపోయినా పొత్తులపై ఎవరూ మాట్లాడొద్దని బాబు టీడీపీ నేతలు సూచించారు. కానీ, ఢిల్లీ కేంద్రంగా మారుతున్న లెక్కలతో ముందస్తుగానే ఫిబ్రవరి రెండో వారంలోనే ఎన్నికలకు అవకాశం ఉందని ఢిల్లీ పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం మొదలైంది. ఈ మధ్య కాలంలోనే పార్టీ ముఖ్య నేత సజ్జల సైతం పార్లమంట్ ఎన్నికలు ఎప్పుడు జరిగితే అప్పుడు ఏపీ ఎన్నికలు ఉంటాయని తేల్చి చెప్పారు. పార్లమెంట్ కు షెడ్యూల్ ప్రకారమా లేక ముందస్తు జరుగుతాయా అనేది చూడాల్సి ఉందన్నారు. దీని ద్వారా ఢిల్లీ నుంచి ముందస్తు పైన సంకేతాలు ఉన్నట్లు పార్టీలో చర్చ జరిగింది. ఇక, ఇప్పుడు తాజాగా ఎన్నికలు జరిగిన రాష్ట్రాల ఫలితాల తరువాత బీజేపీ నాయకత్వం తాజా ఆలోచన ఏంటనేది స్పష్టత వస్తోంది మరిన్ని రాష్ట్రాలు, అలాగే లోక్ సభకూ ఎన్నికలు వచ్చే అవకాశాలున్నాయన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో జరుగుతోంది. ముందస్తు ఎన్నికల వ్యూహంలో భాగంగానే బీజేపీ సంస్థాగత మార్పులకు శ్రీకారం చుట్టిందని అంటున్నారు. మరికొద్ది రోజుల్లో ఇంకొన్ని రాష్ట్రాల్లోనూ అధ్యక్షులను మార్చే అవకాశం ఉందంటున్నారు. తెలంగాణ అసెంబ్లీతో పాటే లోక్‌సభ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ కు రాజకీయంగా లాభమా? నష్టమా? అన్న పాయింట్ కూడా తెరపైకి వస్తోంది. నిజానికి 2018 అసెంబ్లీ పోల్స్‌తో చాలా మంది నేతలు అసెంబ్లీకి, ఆ తర్వాత 2019లో లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేశారు. అక్కడ ఓడిన వారు, లోక్ సభ ఎన్నిక ల్లో గెలిచిన పరిస్థితి ఉంది. ఈసారి ఒకేసారి జరిగితే కీలక నేతల పరిస్థితి ఏంటని అంటున్నారు.ఏపీలో ముందస్తుగా ఎన్నికలు వస్తే ఎవరికి మేలు జరుగుతుందనేది చర్చగా మారుతోంది. సీఎం జగన్ తన గెలుపుపైన ఇప్పటికే ధీమాగా ఉన్నారు. సంక్షేమం తనను గెలిపి స్తుందనే నమ్మకంతో ఉన్నారు. ఇప్పటికే పార్టీ శ్రేణులను ప్రజల మధ్యకు పంపారు. టీడీపీ, జనసేన పొత్తు ఖరారు అయిన తరువాత భవిష్యత్ కార్యాచరణ పైన రెండు పార్టీల అధినేతలు మంతనాలు చేస్తున్నారు. తమతో బీజేపీ కలిసి వస్తుందా లేదా అనేది రెండు పార్టీలకు ఇంకా స్పష్టత లేదు. బీజేపీ నిర్ణ యం తరువాతనే ఈ రెండు పార్టీలు స్పష్టమైన వైఖరితో ముందుకు వెళ్లే అవకాశం ఉంది. ఈ సమయంలోనే ముందస్తు ఎన్నికల పైన ప్రచారం ప్రారంభం కావటంతో ఇప్పుడు రాజకీయంగా ఏపీలో సమీకరణాలు మారే అవకాశం కనిపిస్తోంది.

# 'ఎంపి'కయ్యేది ఎవరు?



■ 'పార్లమెంట్' టికెట్టు కోసం ప్రధాన పార్టీల్లో పోటాపోటీ ■ జంపింగులకూ రెడీ అవుతున్న నాయకులు
■ సెగ్మెంట్లో బలమైన పార్టీగా బీజేపీ ■ 'అధికార' ఉత్సాహంలో కాంగ్రెస్
■ సత్తా చాటాలనుకుంటున్న బీఆర్ఎస్ టికెట్ కోసం నాయకుల ప్రయత్నాలు ముమ్మరం

-ఫిరోజ్ ఖాన్
9640466464

'అసెంబ్లీ' ఫలితం తేలి..సమీక్షలు, విశ్లేషణలు ముగియడంతో.. ఇప్పుడు ప్రధాన పార్టీలు పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించాయి. మరో మూడు, నాలుగు నెలల్లో ఎలక్షన్స్ వస్తుండడంతో ఆదిలాబాద్ సీటును కైవసం చేసుకునేందుకు పోటీ పడుతున్నాయి. అయితే అసెంబ్లీ ఓట్లను బట్టి చూస్తే ఇక్కడ బీజేపీ బలంగా కనిపిస్తున్నది. మరోవైపు 'అధికార' ఉత్సాహంలో ఉన్న కాంగ్రెస్ ఈ సారి 'ఆదిలాబాద్' తమదేనని బలంగా వాదిస్తున్నది. ఇదిలా ఉంటే.. శ్రేణుల్లో శాసనసభలో ఓటమి నైరాశ్యాన్ని పోగొట్టాలంటే 'ఎంపీ' ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ భావిస్తున్నది. గతంలోలాగే ఈ సారి కూడా త్రిముఖ పోటీ ఉండనుండగా, ప్రధాన పార్టీల టికెట్ల కోసం తీవ్ర పోటీ నెలకొన్నది. 'మాజీ'లతోపాటు అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపో యిన, టికెట్ రాకపోవడంతో సహనంగా ఉన్న నాయకులు ఆయా పార్టీల టికెట్ కోసం పోటీ పడుతున్నారు. మరోవైపు టికెట్ కోసం పార్టీ మారేందుకు మరి కొందరు నేతలు సిద్ధమవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే ఆదిలాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో బీజేపీ బలంగా కనిపిస్తున్నది. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో ఆదిలాబాద్, నిర్మల్, ముధోల్, సిర్పూర్ నియోజకవర్గాల్లో బీజేపీ ఎమ్మెల్యేలు గెలుపొందారు. ఇంకా ఇది బీజేపీకి సిట్టింగ్ సీటు. దీంతో ఆ పార్టీ టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొన్నది. కాగా, ప్రస్తుతం ఎంపీగా ఉన్న సోయం బాపురావు ఈసారి కూడా టికెట్ తనదేనని ధీమాతో ఉన్నారు. అయితే బోథ్ అసెంబ్లీ స్థానం నుంచి ఆయన పోటీ ఓడిపోవడంతో.. అధిష్టానం ఇతరులకు అవకాశమిస్తుందనే ప్రచారంతో ఇతర నాయకులు కూడా పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్ టికెట్ రాకపోవడంతో పార్టీ మారిన బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సైతం ఎంపీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీలో చేరినప్పుడే తనకు ఎంపీ టికెట్ ఇవ్వాలని ఆయన పార్టీ ముందు డిమాండ్ పెట్టినట్లు తెలిసింది. మరోవైపు ఖానాపూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, బోథ్ బీజేపీ టికెట్ ఆశించి భంగపడ్డ సాకటి దశరథ్ సైతం ఈసారి తమకు పోటీ చేసే అవకాశమివ్వాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు తెలిసింది.ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఒక్క ఖానాపూర్ నియోజకవర్గంలో మాత్రమే బీజేపీ విజయం సాధించగలిగింది. అయితే రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తున్నది. దీంతో పార్లమెంట్ స్థానాన్ని గెలవడం పెద్దవిషయమేమి కాదని ఆ పార్టీ భావిస్తున్నది. ఈ సారి తనకు టికెట్ కన్ఫామ్ అని ఏఐసీసీ సభ్యుడు, ఆదిలాబాద్ పార్ల మెంట్ ఇన్ చార్జి నరేశ్ జాదవ్ భావిస్తున్నారు. ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ టికెట్ ఆశించినా.. పార్టీ ఆడె గజేందర్ ను బరిలోకి దింపింది. దీంతో ఎంపీ టికెట్ తనకు ఇచ్చి పార్టీ న్యాయం చేస్తుందని ఆయన భావిస్తున్నారు. మరోవైపు బోథ్, ఆసిఫాబాద్ ల నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఆడె గజేందర్, శ్యాం నాయక్ తోపాటు, ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్ ఎంపీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఇంకా హైదరాబాద్‌లో ఉన్న తన పరిచయాల ద్వారా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి సదా వత్ శ్రీనివాస్ నాయక్ టికెట్ కోసం ట్రై చేస్తున్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల టైమ్ లో టికెట్ల కేటాయింపులో నిరసన వ్యక్తం చేస్తూ సీనియర్లు పార్టీ వీడి ఆదిలాబాద్ నుంచి రెబల్‌గా బరిలో దిగడంతో ఆదిలాబాద్, బోథ్ రెండు నియోజకవర్గాల్లో ప్రభావం పడింది. ఆ రెండు సెగ్మెంట్లలోనూ కాంగ్రెస్ మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీంతో సీనియర్లను మళ్లీ కలుపుకొని పోయి.. ఆదిలాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో సత్తా చాటాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. అయితే ఎంపీ టికెట్ పై అధిష్టానం ఎవరి మీద భరోసా పెడుతుందో వేచి చూడాలి.

ఆదిలాబాద్ నుంచి తమకు కూడా విజయావకాశాలు ఉన్నాయని బీఆర్ఎస్ భావిస్తున్నది. పార్లమెంట్ పరిధిలోని ఆసిఫాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో ఆ పార్టీ విజయం సాధించింది. దీంతో ఆ పార్టీ టికెట్ కోసం కూడా తీవ్ర పోటీ నెలకొన్నది. బోథ్ టికెట్ ఆశించినా.. పార్టీ అధిష్టానం నో చెప్పడంతో.. పార్లమెంట్ టికెట్టు తనకే అని మాజీ ఎంపీ గొడెం నగేశ్ భావిస్తున్నారు. అయితే ఆసిఫాబాద్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఆత్రం సక్కును పక్కనపెట్టి అధిష్టానం కోవ లక్ష్మికి టికెట్ కేటాయించింది. అయితే ఆ సమయంలో కోవలక్ష్మిని గెలిపించాలని, ఎంపీగా పోటీ చేసే అవకాశమిస్తామని పార్టీ ఆత్రం సక్కుకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. దీంతో ఈ సారి బరిలో ఉండేది తానేనని ఆత్రం సక్కు.. పోటీకి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలిసింది. మరోవైపు ఖానాపూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫ్రెండ్ భుక్యా జాన్సన్ నాయక్ సైతం ఎంపీ బరిలో ఉంటానని అధిష్టానాన్ని కోరినట్లు సమాచారం. ఇంకా ఖానాపూర్ టికెట్ ఆశించి భంగపడ్డ ఆదిలాబాద్ జడ్పీ చైర్ పర్సన్ రాథోడ్ జనార్ధన్ కూడా ఎంపీ టికెట్టు గురించి అధిష్టానంతో మాట్లాడుతున్నట్లు తెలిసింది. ఇంకా మర్సుకోల సరస్వతితోపాటు పలువురు బీఆర్ఎస్ ఎస్టీ లీడర్లు టికెట్టు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.కాగా, తమకు ఆయా పార్టీల అధిష్టానాలు పార్లమెంట్ బరిలో ఉండే అవకాశమివ్వకపోతే.. టికెట్టు కోసం నేతలు పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. అందులో అన్ని పార్టీల నాయకులు ఉండడం గమనార్హం. ఖానాపూర్ టికెట్ ఆశించి భంగపడ్డ జడ్పీ చైర్ పర్సన్ రాథోడ్ జనార్ధన్.. అ పార్టీతో అంటీముట్టనట్లు ఉన్నారు. ఆయన బీజేపీ లేదా కాంగ్రెస్ లో చేరే అవకాశముందని ప్రచారం జరుగుతున్నది. అయితే ఆయన దాన్ని ఖండించకపోగా.. ప్రజాభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటానని చెప్పడం గమనార్హం. మరోవైపు ఇద్దరు మాజీ ఎంపీలు సైతం టికెట్ కోసం పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు చేసింది గోరంత, చేయాల్సింది కొండంత!

- బుగ్గన మధుసూదనరెడ్డి,
9000369660

■ ప్రస్తుతం తీవ్ర గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్న వ్యవసాయ రంగం ■ రైతు బాగుకోసం మరింత శ్రద్ధ వహించాలి ■ కర్షకులకు అందుతున్న సబ్సిడీలు అరకొరే ■ పంట గిట్టు బాటు కాక అప్పుల ఊబిలో చిన్న, సన్నకారు రైతులు ■ వారి జీవితాలకు ఎనలేని భరోసాను కల్పించాల్సిన అవసరం ఉంది

దేశవ్యాప్తంగా 60% శాతానికి పైగా ప్రజలు ఇప్పటికి వ్యవసాయ రంగాన్ని నమ్ముకున్న నేపథ్యంలో అయా రంగ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింతగా శ్రద్ధ వహించాలి, దృష్టి పెట్టాలి! ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి కొద్దో గొప్పో ప్రాముఖ్యత ఇచ్చే పనిలో భాగంగా పీఎం కిసాన్ నిధి, రైతు భరోసా, కొన్ని పంటలకు మాత్రమే ఇస్తున్న నష్ట పరిహారం, రైతు పండించే పంటలకు అతి కొద్ది శాతం మాత్రమే ఇచ్చే సబ్సిడీ విత్తనాలు, ట్రాక్టర్, వ్యవసాయ పరికరాల కొనుగోలు వంటి వంటి వాటిపై అరకొరగా మాత్రమే రైతులకు సబ్సిడీ గా అందజేస్తున్నారు అనే మాట సత్య దూరం కాదు. అయితే దేశ వ్యాప్తంగా 60 % శాతానికి పైగా ప్రజానీకం ఇప్పటికి వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేపథ్యంలో అయా రంగ అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింతగా శ్రద్ధ కనబరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఎందుకంటే దేశవ్యాప్తంగా వున్న రైతులలో చాలా మటుకు ఎక్కువ భాగం చిన్న, సన్నకారు రైతులు వున్న నేపథ్యంలో వారికున్న అరకొర ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి పెన్షన్ సౌకర్యం కలిగించడం తో పాటు ఏదేని కుటుంబాన్ని పోషించే రైతు అనుకోని పరిస్థితుల్లో ఏదేని ప్రమాదం వల్లనో లేక అన్యాహమైన రీతిలో ఆ రైతుకు మరణం సంభవించినప్పుడో ఆ రైతు తరపున ఆ కుటుంబానికి ఆర్థిక వెసులుబాటు లభించేలా ఆ రైతు తరపున లైఫ్ ఇన్సూరెన్సు సౌకర్యం మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడితే వారి జీవితాలకు ఎనలేని భరోసాను కల్పించిన వారవుతారు. అదేవిధంగా ఒక చిన్న, పెద్ద కుటుంబాన్ని పోషించే రైతు దురదృష్టవశాత్తు అనారోగ్యం పాలు అయితే ఆయనపై ఆధారపడిన కుటుంబం ఆ రైతుకు వచ్చిన జబ్బును నయం చేసేందుకు తగినంత ఆర్థిక వనరులు వారి దగ్గర లేకపోవొచ్చు అలాంటి సందర్భాలలో హెల్త్ ఇన్సూరెన్సు అత్యంత అవశ్యకం. ఈ స్కీమ్ సైతం అమలు చేసేందుకు కేంద్రప్రభుత్వాలు ఆలోచించాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది. ఇంకా చెప్పుకుంటూ పోతే రాత్రనక, పగలనక, వాననక, ఎండనక



ఆరుగాలాలు శ్రమించి పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర కృషి సల్పాల్సిన గురుతర బాధ్యత వారి భుజస్కంధాలపై ఎంతైనా వుంది. అదేవిధంగా రైతు సోదరులు పంటలు విత్తే విషయంలో వారు తీసుకునే విత్తనాలపై సబ్సిడీ సౌకర్యం, అలాగే పంట వేసిన తరువాత వాటిని కాపాడే నిమిత్తమై వాడే బయో ఫర్టిలైజర్, బయో ఫెస్టిసైడ్స్ మందులపై సబ్సిడీ సౌకర్యాన్ని ప్రవేశపెడితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సోదరులకు ఎంతో మేలు చేసిన వారవుతారు. ఇలాంటి సౌకర్యాలు అన్ని ప్రతి రైతు పొందేలా వారికి ఓక ప్రత్యేక కార్డు ను అందజేస్తే ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి ఒక్క రైతు వీటి వల్ల లబ్ది పొందగలడు. అన్నింటికి మించి ఇప్పటి కాలంలో వ్యవసాయరంగం అనేది మోయలేని భారం వంటిది అని ప్రతి ఒక్కరూ భావిస్తూ అయా రంగం వైపు వెళ్లాలంటేనే జంకే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్న నేపథ్యంలో, ప్రస్తుత యువతరం సైతం ఈ రంగంపై అనాసక్తి కనబరుస్తున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ఒకటికి, రెండు సార్లు అలోచించి ఎలాంటి స్ఫూర్తిదాయకమైన సంస్కరణలు వ్యవసాయరంగంలో చేపడితే యువత వ్యవసాయరంగంపై మెగ్గు చూపుతారో, అయా వ్యవసాయ నిపుణులతో చర్చించి మరీ కసరత్తు చేయాల్సిన తక్షణ కర్తవ్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలపై ఎంతైనా వుంది.

ఏదిఏమైన ఆనాదిగా భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలలో ఓక భాగంగా వుంటూ రావడమే కాదు నిన్న, మొన్నటి వరకు ఓక వెలుగు వెలిగిన వ్యవసాయరంగం అనేక కారణాల రీత్యా, ఓక విధంగా కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్న తరహాలో ప్రస్తుతం తీవ్ర గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వ్యవసాయ రంగం తిరిగి పూర్వపు వైభవం దిశగా పయనించేలా, అది ప్రస్తుత, రాబోయే తరం యువతకు మంచి లాభదాయకమైన వృత్తిగా మారేలా చేయాల్సిన గురుతర బాధ్యత మాత్రం ముమ్మాటికీ మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల పెద్దలదే అనడంలో ఇసుమంతైనను సందేహం లేదు.ఏమైనా యావత్ దేశానికి పట్టేడు అన్నం పెట్టే అన్నదాతలు తమ వ్యవసాయ రంగంలో ఎలాంటి ఇబ్బందులు, ఒడిదుడుగులు, ఆటుపోట్లు, ప్రతికూల, దయనీయ పరిస్థితులు ఎదుర్కొనకుండా పచ్చగా,సుబిక్ష్యంగా ఉంటేనే మన దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోయేది అనే మాట అక్షర సత్యం.ఎందుకంటే ఇప్పటికి దేశావ్యాప్తంగా కూడా మెజారిటీ ప్రజలు ఎక్కువగా ఆధారపడేది వ్యవసాయరంగం మీదే కాబట్టి మన దేశ పాలకులు ఎక్కువగా వ్యవసాయరంగం మీద మరింతగా ఫోకస్ చేసి, యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక శ్రద్ధాశక్తులు చూపించి ఆ రంగ అభివృద్ధికి పెద్ద పీట వేయగలిగితే మన దేశ రూపురేఖలు, ఆర్థిక స్థిగతులు సమూలంగా మారిపోవడంతో పాటు, రైతన్నల బాగుదలకు కూడా ఒక బంగారు బాటను చూపినవారవుతారు అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.జై కిసాన్! అన్నదాత సుఖీభవ!దేశావ్యాప్తంగా కూడా వ్యవసాయ రంగం మరో పది కాలాల పాటు అంగరంగ వైభవంగా ఒక వెలుగు వెలగాలి!

# ఐటీ రంగంపై ఆర్థిక మాంద్యం ప్రభావం

బెంగళూరు : ఐటీ రంగం ఈ ఏడాది తీవ్ర ఒడిదొడుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది వేలాది మంది ఉద్యోగులు కొలువులు కోల్పోయి రోడ్డున పడ్డారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, సేల్స్‌ఫోర్స్, ట్విట్టర్.. ఇలా ఒకటేమిటి అనేక సంస్థలు ఖర్చు తగ్గింపులో భాగంగా వేలాది మందిని తొలగించాయి. ఇక, పింక్ స్లిప్‌ల బాధ వదిలిపోయిందనుకుంటున్న వేళ ఐటీ రంగంలో మరొక మారు కుదుపు కనిపిస్తోంది. ప్రపంచ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో బెంగళూరులోని ఐటీ సంస్థలు షాకింగ్ నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఉద్యోగుల వార్షిక వేతన పెంపు, ఉద్యోగులకు ప్రమోషన్లు నిలిపివేయాలని నిర్ణయించాయి. బెంగళూరు కేంద్రంగా పని చేసే దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు ఇచ్చే వార్షిక పెంపును 10 శాతం లోపునకే పరిమితం చేసింది. అమెరికా, యూరప్‌లో ప్రధాన కార్యాలయాలు కలిగి బెంగళూరులో సేవలు అందిస్తున్న గ్లోబల్ ఐటీ కంపెనీల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. నిజానికి ఉద్యోగాల తొలగింపులు ఈ ఏడాది మొదట్లోనే ప్రారంభమైనప్పటికీ ఆరు నెలల్లో అంతా సమసిపోయి మళ్లీ ఐట ీరంగం పట్టాలు ఎక్కుతుందని భావించారు. అయితే, పరిస్థితి మళ్లీ మొదటికే రావడం ఆందోళన కలిగిస్తోంది. ఇక, కొత్తగా అడుగు పెట్టిన సంస్థలైతే పెంపు మాటనే పక్కన పెట్టేశాయి. సాధారణంగా ఐటీ కంపెనీల్లో వార్షిక పెంపు 20 శాతం వరకు ఉంటుంది. ప్రమోషన్లు పొందిన వారికి ఇది దాదాపు 50 శాతం వరకు ఉంటుంది. అయితే, ఈసారి ప్రమోషన్లను నిలిపివేశారు.



బ్యాంక్ ఇస్యూరెన్స్ భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకున్న

## ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ మరియు ప్రముఖ చిన్న ఫైనాన్స్ బ్యాంక్,ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఉజ్జీవన్ ), జీవిత బీమా ఉత్పత్తుల పంపిణీ కోసం బ్యాంక్యూరెన్స్ భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యం కింద, ఉజ్జీవన్ , 26 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో 700+ బ్రాంచ్‌ల విస్తృత నెట్‌వర్క్ ద్వారా ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ యొక్క కస్టమర్-ఫ్రెండ్లీ ప్రొటెక్షన్, దీర్ఘకాలిక పొదుపులు మరియు పదవీ విరమణ పథకాల యొక్క మొత్తం సూట్ను తమ వినియోగదారులకు అందించనుంది. జీవిత బీమా అనేది ఏదైనా ఆర్థిక ప్రణాళికలో కీలకమైన అంశం మరియు అందువల్ల వినియోగదారుల యొక్క వివిధ జీవిత-దశ అవసరాలకు అనుగుణంగా ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఉత్పత్తుల సూట్ను అభివృద్ధి చేసింది. ప్రైమరీ బ్రెడ్ విన్నర్ చనిపోయినప్పుడు రక్షణ ఉత్పత్తులు ఆదాయాన్ని భర్తీ చేయగలవు. దీర్ఘకాలిక పొదుపు ఉత్పత్తులు వినియోగదారులకు సేవింగ్స్ పూల్ను నిర్మించడంలో లేదా అనుబంధ ఆదాయ వనరులను సృష్టించడంలో మరియు ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో సహాయపడతాయి. రిటైర్మెంట్ ప్లానింగ్ ఉత్పత్తులు కస్టమర్లు ఆర్థికంగా స్వతంత్ర రిటైర్డ్ జీవితాలను గడపడానికి జీవితకాల ఆదాయానికి హామీని అందజేస్తాయి. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్‌సిఇఒ అనుప్ బాగ్చి మాట్లాడుతూ, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్తో భాగస్వామ్యం కావడం మాకు ఆనందంగా ఉంది మరియు ఈ భాగస్వామ్యం బ్యాంక్ కస్టమర్ల జీవిత బీమా అవసరాలను తీర్చడంలో మాకు సహాయపడుతుంది. మా కస్టమర్-స్నేహపూర్వక ఉత్పత్తుల సూట్ ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఆఫర్లను సంపూర్ణం చేస్తుంది మరియు దాని కస్టమర్లు వారి దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించేలా చేస్తుంది... అని అన్నారు.

రవాణా రంగాన్ని పునర్నిర్వచించే

## మొబిలిటీ ప్లాట్‌ఫాం- యారీ ఆవిష్కరణ



హైదరాబాద్ : హైదరాబాద్ ఆటో, టాక్సీ డ్రైవర్ల సంఘం భారతదేశం లోనే తొలిసారిగా, రవాణా రంగాన్ని పునర్నిర్వచించేలా రైడ్ బుకింగ్ యాప్ అయిన యారీని ప్రారంభించింది. యారీ భారతదేశంలోనే మొట్టమొదటి డ్రైవర్-సెంట్రిక్ యాప్ గా నిలుస్తుంది. ఆటో-హెయిలింగ్ ను తన మొదటి మొబిలిటీ సర్వీస్ గా, హైదరాబాద్ ప్రజలకు సేవలందించే అదనపు సేవలకు రోడ్ మ్యాప్ గా అందిస్తుంది. ఓఎన్డీసీ ప్రోటోకాల్స్ ఆధారంగా రూపొందిన ఈ ప్రత్యేక ప్లాట్ ఫామ్ ఆటో, టాక్సీ డ్రైవర్ల సాధికారతకు ప్రాధాన్యత ఇస్తుంది. జీరో కమీషన్ తో పనిచేస్తూనే, వారికి తమ వ్యాపారంపై పూర్తి నియంత్రణను అందిస్తుంది. హైదరాబాద్ లో 20,000 మంది ఆటో, ట్యాక్సీ డ్రైవర్లను విజయవంతంగా ఆన్ బోర్డ్ చేసిన యారీ పలు నగరాల్లోని వివిధ డ్రైవర్ సంఘాలతో కలిసి ఇలాంటి మొబిలిటీ యాప్ లను ఆవిష్కరిస్తోంది. భారతదేశం అంతటా రాబోయే ఆరు నెలల్లో 1,00,000 మందికి పైగా డ్రైవర్లను ఆన్ బోర్డ్ చేయడం, రెండు మిలియన్ల మందికి పైగా వినియోగదారులకు సేవలు అందించాలనే ప్రతిష్ఠాత్మక లక్ష్యంతో, యారీ మొబిలిటీ రంగాన్ని పునర్నిర్వచించడానికి సిద్ధంగా ఉంది. యారీ వినియోగదారులు, సర్వీస్ ప్రొవైడర్లు (ఆటో టాక్సీ డ్రైవర్లు) మధ్య లావాదేవీలను 0% కమీషన్తో సులభతరం చేస్తుంది. సర్వీస్ ప్రొవైడర్లకు నామమాత్రపు సాస్ ఫీజును మాత్రమే వసూలు చేస్తుంది. ఇది సాంప్రదాయ రైడ్-హెయిలింగ్ అగ్రిగేటర్ల కంటే 10 రెట్లు తక్కువ. ఇది డ్రైవర్లకు న్యాయమైన, పారదర్శక ఆదాయ నమూనాను నిర్ధారిస్తుంది. డ్రైవర్లకు సరళమైన పని వేళలు, ప్రతిస్పందించే మద్దతు వ్యవస్థ, డ్రైవర్, కుటుంబానికి బీమా, న్యాయపరమైన కన్సల్టింగ్ మద్దతును యారీ అందిస్తుంది. ఈ పరిశ్రమలో ఇలా చేయడం ఇదే మొదటిసారి. డ్రైవర్ సంక్షేమం విషయంలో ఈ ప్లాట్ఫాం నిబద్ధత ప్రస్తుతం ఉన్న మోడళ్లకు చాలా విభిన్నంగా ఉంటుంది. వినియోగదారుల కోసం, యారీ సరసమైన ధరలలో నమ్మదగిన, బహుళ-మోడల్ మొబిలిటీ సేవను మెరుగైన కస్టమర్ అనుభవం, సమర్థతతో అందిస్తుంది. యారీలో చేరడానికి, ఆటో లేదా టాక్సీ డ్రైవర్లు ప్లే స్టోర్ నుంచి యారీ పార్టనర్ యాప్ డౌన్లోడ్ చేసుకోవచ్చు. వారి మొబైల్ నంబర్, ఆర్సీ,మ,డ్రైవింగ్ లైసెన్సుతో కూడిన ఇబ్బంది లేని కేవైసీ ధ్రువీకరణను పూర్తి చేయవచ్చు. గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ ద్వారా ఆండ్రాయిడ్, ఐఓఎస్ డివైజ్లలో యారీ రైడ్ను వినియోగదారులు కూడా ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు.

## విజయవాడలో నిట్ విద్యావేత్తల సమ్మేళనం



విజయవాడ : నాలెడ్జ్ సొసైటీలోని అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఉన్నత విద్య మరియు అభ్యాసంలో ఆవిష్కరణలను తీసుకురావాలనే లక్ష్యంతో స్థాపించబడిన ఫ్యూచర్ విశ్వవిద్యాలయం నిట్విశ్వవిద్యాలయం ఇటీవల విద్యావేత్తల సమ్మేళనం యొక్క 2వ ఎడిషన్ను ముగించింది. విజయవాడ. డిసెంబరు 17వ తేదీ ఆదివారం విజయవాడలోని ఫార్చ్యూన్ మురళీ పార్క్లో జరిగిన ఈ కార్యక్రమంలో విజయవాడ మరియు హైదరాబాద్లోని పాఠశాలల నుండి ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపకులు ఒక అవగాహనతో కూడిన సెషన్ను నిర్వహించారు. నిట్విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ప్రకాష్ గోపాలన్ క్యాన్వాస్లో విశ్వవిద్యాలయం అందించే ప్రత్యేక భేదాలకు విద్యావేత్తలను పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆవిష్కరణపై దృష్టి సారించి, సృజనాత్మకత మరియు విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించే వాతావరణాన్ని పెంపొందించడం ద్వారా నిట్విశ్వవిద్యాలయం అధునాతన సాంకేతికతను అనుసంధానిస్తుంది. అతని తెలివైన సెషన్ ఈ విలక్షణమైన అంశాలను స్వీకరించడం ద్వారా విద్య యొక్క భవిష్యత్తునునిట్విశ్వవిద్యాలయం ఎలా రూపొందిస్తుందో సమగ్ర అవలోకనాన్ని అందించింది. మన దేశంలోని అగ్రగామి ఆలోచనాపరుల దృష్టిలో నుండి పుట్టిన నిట్విశ్వవిద్యాలయం 21వ శతాబ్దపు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉన్నత విద్యలో కొత్త నమూనాను సృష్టించింది. విశ్వవిద్యాలయం ఒక శక్తివంతమైన, మేధోపరంగా ఉత్తేజపరిచే అభ్యాస వాతావరణాన్ని అందిస్తుంది, ఇది విద్యాసంబంధ ఆలోచనలను నిజ జీవిత అనుభవాలతో సజావుగా అనుసంధానిస్తుంది. పని యొక్క వాస్తవ ప్రపంచానికి మరింత బహిర్గతం చేయడానికి ప్రతి విద్యార్థి 6-నెలల పరిశ్రమ ఇంటర్న్షిప్ను పొందుతాడు.

## జాబ్రా ఎవాల్వ్ 2 65 ఫ్లెక్స్

హైబ్రిడ్ పని ప్రమాణంగా మారుతున్న ప్రపంచంలో, నిపుణులు తమ అనుకూలమైన పని శైలికి అనుగుణంగా ఉండే ఉత్పత్తుల కోసం వెతుకుతున్నారు. ఈ పరివర్తనను సులభతరం చేయడంలో సాంకేతికత కీలక పాత్ర పోషించింది, కొత్త పని సంస్కృతి యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలకు మద్దతుగా వినూత్న పరిష్కారాలను అందిస్తోంది. జాబ్రా ఎవాల్వ్2 65 ఫ్లెక్స్ ఒక ప్రధాన ఉదాహరణ, ఇది ప్రత్యేకమైన ఫోల్డబుల్ డిజైన్తో అంతిమ పోర్టబుల్ హెడ్సెట్గా ఉంచబడింది.


## బిస్క్ ఫార్మ్ బోర్డులు బ్రాండ్ అంబాసిడర్‌గా రష్మిక మందన్న



భారతదేశంలోని ప్రముఖ బిస్కట్ బేకరీ బ్రాండ్లలో ఒకటైన బిస్క్ ఫార్మ్ ఈరోజు ప్రముఖ నటి ర్ష్మిక మందన్నతో తమ బ్రాండ్ అంబాసిడర్గా భాగస్వామ్యాన్ని ప్రకటించింది. బహుముఖ, అవార్డ్-విజేత నటి రుషిస్కిట్ బ్రాండ్ యొక్క ముఖం అవుతుంది, ఇది ఒక ఖచ్చితమైన టీ-టైమ్ భాగస్వామి కోసం 4 వేరియంట్లలో రుచికరమైన కరకరలాడే కాల్చిన టోస్ట్ను అందిస్తుంది. బిస్క్ ఫేమ్ దాని ఆవిష్కరణ, నాణ్యత మరియు రుచికి ప్రసిద్ధి చెందింది మరియు దాని ప్రక్కన ర్ష్మిక మందన్నతో, బ్రాండ్ మార్కెట్లో గణనీయమైన సంచలనాన్ని సృష్టించడానికి మరియు భారతదేశం అంతటా ఇంటి పేరుగా మారాలనే తపనతో కొత్త ఎత్తులకు ఎగరడానికి సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా బిస్క్ ఫార్మ్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ సింగ్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, బిస్క్ ఫార్మ్ కుటుంబానికి మా బ్రాండ్ అంబాసిడర్గా ర్ష్మిక మందన్నను స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఆమె కాదనలేని ఆకర్షణ మరియు విస్తృత ఆకర్షణ బిస్క్ ఫేమ్ యొక్క స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది ఆహ్లాదకరమైన, తాజాదనం మరియు రుచికి పర్యాయపదమైన బ్రాండ్. సహస్రాబ్ది ప్రేక్షకులతో ఆమెకు ఉన్న బలమైన అనుబంధం మా బ్రాండ్కు ప్రాతినిధ్యం వహించడానికి మరియు కీలకమైన మార్కెట్లలో మా ఉనికిని మరింత బలోపేతం చేయడానికి ఆమెను సరైన ఎంపికగా చేస్తుంది. మేము ఒక ఉత్తేజకరమైన ప్రయాణం కోసం ఎదురుచూస్తున్నాము కథనాన్ని రూపొందించడంలో మరియు గణనీయమైన ఆదాయ వృద్ధి కోసం దేశవ్యాప్తంగా లోతైన స్థాయిలో వినియోగదారులతో సన్నిహితంగా ఉండటంలో ర్ష్మిక కీలక భాగస్వామిగా ఉంది. అన్న4ఆరు. బ్రాండ్తో అనుబంధం గురించి ర్ష్మిక మందన్న మాట్లాడుతూ, బిస్క్ ఫార్మ్ భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎఫ్ఎంసిజి బ్రాండ్లలో ఒకటి, మరియు వృద్ధి మరియు ఆవిష్కరణల పట్ల వారి నిబద్ధత నాకు లోతుగా ప్రతిధ్వనిస్తుంది. ఈ భాగస్వామ్యం ఫలవంతమైనదిగా ఉంటుందని నేను నమ్ముతున్నాను. , మరియు బిస్క్ ఫార్మ్ యొక్క రుచికరమైన మరియు ఆరోగ్యకరమైన ఉత్పత్తుల ద్వారా నా అభిమానులతో కనెక్ట్ అవ్వడానికి నేను ఎదురుచూస్తున్నాను.

# నేడే ఐపీఎల్ ఆటగాళ్ల వేలం

- దుబాయిలో ఏర్పాట్లు పూర్తి
- మరి కొన్ని నెలల్లో ఐపీఎల్-2024 సీజన్
- వేలానికి మొత్తం 333 మంది ఆటగాళ్లు
- విదేశీ ఆటగాళ్ల సంఖ్య 119




దుబాయి : ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్‌గా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) గుర్తింపు తెచ్చుకుంది. ఆటగాళ్లకు ఇచ్చే పారితోషికం మొదలు, ఫ్రాంచైజీల ఆదాయం, బ్రాండ్ నేమ్, ప్రసార హక్కుల విలువ, అభిమానుల ఆదరణ... ఇలా ఏ అంశం చూసినా ఐపీఎల్‌కు సాటిగా నిలిచే క్రికెట్ లీగ్ మరొకటి లేదు. కాగా, ఐపీఎల్-2024 సీజన్ కోసం ఇప్పటి నుంచే సన్నాహాలు మొదలయ్యాయి. ఐపీఎల్ 2024 సీజన్ కోసం ఆటగాళ్ల వేలం ప్రక్రియను మంగళవారం (19న) దుబాయిలో నిర్వహించనున్నారు. ఈ వేలం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ వేలంలో మొత్తం 10 ఫ్రాంచైజీలు పాల్గొంటాయి. మొత్తం 333 మంది ఆటగాళ్ల నుంచి తమకు కావలసిన వారిని కొనుగోలు చేయనున్నాయి. ఈసారి వేలంలో 119 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు.

ఇటీవల వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో అందరి దృష్టిని ఆకర్షించిన న్యూజిలాండ్ యువ సంచలనం రచిన్ రవీంద్ర, వరల్డ్ కప్ టోర్నమెంట్ ఫైనల్‌లో సెంచరీతో మెరిసిన ఆసీస్ ఆటగాడు ట్రావిస్ హెడ్, దక్షిణాఫ్రికా యువ పేసర్ గెరాల్డ్ కోట్జీ మంగళవారం వేలంలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. వారికి అత్యధిక ధర పలికే అవకాశాలు ఉన్నాయి. ఆక్షనీర్‌గా మల్లికా సాగర్ వ్యవహరిస్తారు. మల్లికా సాగర్ ఇటీవల విమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) వేలం నిర్వహించారు. ఐపీఎల్ వేలం ప్రక్రియను స్టార్ స్పోర్ట్స్ చానల్‌లోను, జియో సినిమా ఓటీటీ వేదికలోనూ ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆటగాళ్ల వేలం ప్రారంభం కానున్నది.

**ఈసారి వేలంలో 13 మంది తెలుగు రాష్ట్రాల క్రికెటర్లు**

ఈసారి వేలంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నవారిలో తెలుగు రాష్ట్రాల క్రికెటర్లు 13 మంది కూడా ఉన్నారు. వారిలో హనుమ విహారి, కేఎస్ భరత్, రికీ భుయ్, పృథ్వీరాజ్ ఎర్రా ఆంధ్రా క్రికెట్ సంఘానికి చెందినవారు కాగా, రవి తేజ, మనీశ్ రెడ్డి, మురుగన్ అభిషేక్, ఆరవెల్లి అవనీశ్ రావు, తనయ్ త్యాగరాజన్, రక్షణ్ రెడ్డి, రాహుల్ బుద్ధి, అనికేత్ రెడ్డి, రోహిత్ రాయుడు హైదరాబాద్ క్రికెట్ సంఘానికి చెందినవారు. వారిని ఏ ఫ్రాంచైజీలు ఎంపిక చేసుకుంటాయన్నది ఆసక్తి కలిగిస్తోంది. వారిలో హనుమ విహారి, కేఎస్ భరత్ టీమిండియా టెస్ట్ ప్లేయర్లు.

యూనివర్శిటీ ఆఫ్ మెల్బోర్న్

## సి. ఎస్. ఆర్. స్పాన్సర్‌షిప్ ప్రోగ్రామ్



9-12 తరగతుల్లోని 50,000 కంటే ఎక్కువ మంది భారతీయ పాఠశాల విద్యార్థులు సామాజిక చలనశీలత మరియు కెరీర్ పురోగతిని ప్రోత్సహించడానికి పాఠశాలల ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ నుండి ప్రయోజనం పొందేందుకు సిద్ధంగా ఉన్నారు, మెల్బోర్న్ విశ్వవిద్యాలయం పరివర్తనాత్మక చొరవను విస్తరించడానికి ఆంధ్రప్రదేశ్లోని కమ్యూనిటీ మరియు ప్రభుత్వ భాగస్వాములతో చేరింది. పాఠశాలల ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ విద్యార్థుల పాఠ్యాంశాల్లో కలిసిపోతుంది, సానుకూల మనస్తత్వశాస్త్రం మరియు కోచింగ్తో కూడిన మాడ్యూల్లు తమను తాము అర్థం చేసుకోవడంలో సహాయపడతాయి మరియు వారికి ఆసక్తిని కలిగించే కెరీర్ మార్గాలను మరియు వారి కమ్యూనిటీలకు ఉపయోగపడతాయి. ఇది పెరిగిన ఆత్మవిశ్వాసం, స్వీయ-గౌరవం మరియు స్వీయ-నిర్వహణ స్థాయిలతో పాటు సమాచారంతో కూడిన నిర్ణయాలు మరియు ప్రణాళికలను రూపొందించే మెరుగైన సామర్థ్యంతో, విద్యార్థుల అవగాహన, ఆకాంక్షలు మరియు ఏజెన్సీని పెంచుతుంది. గ్లోబల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ అందించే కార్యక్రమానికి మద్దతుగా ఈ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం, జోన్ 7లోని రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్లు, రోటరీ ఇండియా లిటరసీ మిషన్ మరియు సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్తో భాగస్వామ్యం కలిగి ఉంది. స్కూల్స్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ 2019లో ప్రారంభించబడింది మరియు ఇప్పటికే 8237 మంది విద్యార్థులకు చేరుకుంది మరియు 178 మంది ఉపాధ్యాయులు మరియు దాదాపు 15,000 మంది తల్లిదండ్రులు, సంరక్షణ ప్రదాతలు మరియు సంరక్షకులకు మద్దతు ఇచ్చింది. ఈ కార్యక్రమం పూణేలోని పది పాఠశాలల్లో మరియు మధురైలోని తొమ్మిది పాఠశాలల్లో నిర్వహించబడింది. యూనివర్శిటీ ఆఫ్ మెల్బోర్న్ డిప్యూటీ వైస్-ఛాన్సలర్ (గ్లోబల్, కల్చర్ అండ్ ఎంగేజ్మెంట్) ప్రొఫెసర్ మైఖేల్ వెస్లీ మాట్లాడుతూ భారతదేశంలో వినూత్న విద్యా పరిష్కారాలకు విశ్వవిద్యాలయం కొనసాగుతున్న నిబద్ధత పట్ల తాను గర్విస్తున్నానని అన్నారు.

స్కూల్స్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ భారతదేశంలో మేము ప్రయోగాత్మకంగా చేపట్టిన అతి ముఖ్యమైన భాగస్వామ్యాల్లో ఒకటి మరియు ఇది యువత జీవితాలపై, ముఖ్యంగా వెనుకబడిన బాలికల జీవితాలపై చూపిన శాశ్వత ప్రభావం, వీలైనన్ని ఎక్కువ పాఠశాలల్లో దీనిని పునరావృతం చేయడానికి మాకు స్ఫూర్తినిస్తుంది అని ప్రొఫెసర్ వెస్లీ చెప్పారు, ఇంకా ఇలా అన్నారు. ఇది స్థానిక విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు మరియు సంరక్షకులకు, మేము ప్రోగ్రామ్ను 8000 నుండి 2024 చివరి నాటికి అంచనా వేయబడిన 50,000కి విస్తరింపజేసినప్పుడు వారి భవిష్యత్ కెరీర్లో ఏమి సాధ్యమవుతుందో అన్వేషించడానికి సహాయపడుతుంది. భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు పాఠశాలల ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు కూడా జరుగుతున్నాయి. శ్రీ. బి. శ్రీనివాసరావు, ఐ. ఏ. ఎస్., స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్షా ఆంధ్రప్రదేశ్, గారి నుండి ఒక కోట్.: స్కూల్స్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రాం అనేది విద్య యొక్క పరివర్తన శక్తిని ఉపయోగించి సామాజిక చలనశీలత మరియు కెరీర్ పురోగతిని ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ఒక మార్గం.

రోటరీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ 2021-23, రోటరీ ఇండియా లిటరసీ మిషన్ ట్రస్టీ డాక్టర్ మహేష్ కోట్బాగి నుండి ఒక కోట్: ఆంధ్రప్రదేశ్, భారతదేశంలోని స్కూల్స్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రాంలు ప్రపంచ సంస్కృతిని అభివృద్ధి చేస్తాయి. 59% మహిళలు/బాలికల అక్షరాస్యత నిష్పత్తిని ఉన్నతంగా మార్చడం అనే అతిపెద్ద సవాలు ఈ వైవిధ్యం, సమానత్వం మరియు చేరికలతో కూడిన ఈ భవిష్యత్ విజన్ ప్రోగ్రామ్ ద్వారా సాధించబడుతుంది. నాణ్యమైన విద్య హక్కుల కోసం లింగ సమానత్వం ప్రధాన స్రవంతి అవుతుంది. తమ పిల్లలు తమ మనస్తత్వాన్ని అన్వేషించడాన్ని మరియు వావ్ అంశంతో ఆలోచించడాన్ని చూసినప్పుడు తల్లిదండ్రుల విధానం సానుకూల మార్పును కలిగిస్తుంది. వన్ వరల్డ్ వన్ పీస్ వన్ లైఫ్ రియాలిటీ మార్గంలోకి వస్తుంది.


**Repco Home Finance**

# REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

**రాజమండ్రి బ్రాంచ్:** డో.నం. 7-24-3, సరోజినీ దేవి కాంప్లెక్స్, అడ్డివికనలువారి వీధి, టి.నగర్, రాజమండ్రి - 533101

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాల వినియోగంలో **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి కింద సంతకం చేయబడినవారు భద్రతా ఆసక్తి (అమలు)లోని 9వ నిబంధనతో చదువబడిన రూల్స్, 2002 క్రింద పేర్కొన్న తేదీలలో **డిమాండ్ నోటీసును** జారీ చేసింది, వారు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించవలసి ఉంటుంది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, దిగువ సంతకం చేసినవారు ఇక్కడ వివరించిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు, హామీదారు మరియు ఈ చట్టంలోని సెక్షన్ 13(4) కింద **2023**లో పేర్కొన్న నిబంధనలలోని 9వ నిబంధనతో చదవబడిన సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.

అతనికి ప్రదానం చేయబడింది, ఈ **డిసెంబరు 15 & 16వ తేదీ** రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు, గ్యారెంటర్ మరియు సాధారణంగా ప్రజలు ఆస్తులతో వ్యవహరించవద్దని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, కోల్‌కతా బ్రాంచ్‌లను అనుసరించి మొత్తం మరియు వడ్డీకి సంబంధించిన ఛార్జీకి లోబడి ఉంటాయి.** ప్రతి ఖాతాకు వ్యతిరేకంగా క్రింద పేర్కొనబడింది.

సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13 (8)కి మేము మీ దృష్టిని ఆకర్షించాము, దాని ప్రకారం, సురక్షితమైన రుణదాత యొక్క బకాయిలు అన్ని ఖర్చులతో కలిపి ఉంటే, సురక్షిత ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు. సురక్షిత రుణదాత ద్వారా విధించబడే ఛార్జీలు మరియు ఖర్చులు మీరు సురక్షిత ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి.

**క్రమ సంఖ్య. 1: రుణగ్రహీత : శ్రీమతి T. సత్యవతి,** W/o. శ్రీ చిన్న బాబు డి.నెం.2-168, పాతపేట, బొమ్మూరు, లూథర్న్ చర్చ్ దగ్గర రాజమండ్రి రూరల్ - 533124. **సహ-రుణగ్రహీత I: శ్రీమతి సుదీనా,** D/o శ్రీ చిన్న బాబు డి.నెం.2-54, పాతపేట, బొమ్మూరు, లూథర్న్ చర్చ్ దగ్గర రాజమండ్రి రూరల్ - 533124. **సహ-రుణగ్రహీత II: శ్రీమతి నవీనా,** D/o శ్రీ చిన్న బాబు డి.నెం.2-168, పాతపేట, బొమ్మూరు, లూథర్న్ చర్చ్ దగ్గర రాజమండ్రి రూరల్ - 533124. **సహ-రుణగ్రహీత III: శ్రీమతి అనూష,** D/o శ్రీ.చిన్నబాబు డి.నెం.2-168, పాతపేట , బొమ్మూరు, లూథర్న్ చర్చ్ దగ్గర రాజమండ్రి రూరల్ - 533124. **హామీదారు 'శ్రీ. లాజన్ బాబు.** N, S/o.శ్రీ సామ్యూల్ No.2-119, పాతపేట, బొమ్మూరు, లూథర్న్ చర్చ్ దగ్గర రాజమండ్రి రూరల్ - 533124. **ఇంకా ఇక్కడ: కృపావీధి వెల్డింగ్ షాప్,** లెప్రసీ హాస్పిటల్ ఎదురుగా, రామచంద్రపురం - 533287.

**డిమాండ్ నోటీసు తేదీ: 16-05-2023** డిమాండ్ నోటీసు ప్రకారం క్లెయిమ్ చేయబడిన మొత్తం **(లోన్ ఖాతా నం.1401860000898 & 1401820000899 రూ. 13,01,636/-** మరియు **రూ.3,91,249/- 15-05-2023** నుండి తదుపరి వడ్డీతో పాటు రూ. మరియు ఇతర ఖర్చులు **రూ. 12,28,654/- మరియు రూ.4,33,287/- 14-12-2023** నుండి తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఖర్చులు.

**ఆస్తి వివరణ:** మొత్తం ముక్క మరియు పార్శిల్ తూర్పుగోదావరి జిల్లా, కడియం సబ్ - రిజిస్ట్రార్ కార్యాలయం, రాజమండ్రి రూరల్ మండలం, బొమ్మూరు గ్రామం, మరియు గ్రామ పంచాయతీ, బ్లాక్ నెం.2, గ్రామ కాంతం, R.S.నెం.46/4, హరిజన పేట ప్రాంతం, మంగళూరు నుండి తూర్పు వైపున ఉన్న 219 చదరపు గజాలతో కూడిన స్థలం టైల్డ్ హౌస్ బేరింగ్ డోర్ నంబర్ 2-168, సైట్ మరియు RCC రూఫ్డ్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు ప్రతిపాదిత మొదటి అంతస్తు నివాస భవనం సరిహద్దు: తూర్పు: తాచెడ్ ఇల్లు తనింకి ప్రాసెడ్‌కి చెందినది - 68 అడుగులు., పడమర : డో.నం.2-168 ఉన్న టైల్డ్ హౌస్ ఫ్రెడ్రిక్‌కి చెందినది - 68 అడుగులు, ఉత్తరం: కాంపౌండ్ వాల్ తనింకి సత్యనారాయణకు చెందినది - 29 అడుగులు, దక్షిణం: పంచాయతీ రోడ్డు - 29 అడుగులు,

**క్రమ సంఖ్య 2: రుణగ్రహీత: శ్రీ సీసాల సత్యనారాయణ,** S/o. శ్రీ సీసాల సత్యనారాయణ, నెం.7-110, రాజా వీధి, కడియం, తూర్పు గోదావరి - 533126. **ఇంకా వద్ద : మహాలక్ష్మి ఆగ్రో ఏజెన్సీస్,** వంగలపూడి, సీతానగరం, మండలం, తూర్పుగోదావరి-533287. **సహ రుణగ్రహీత: శ్రీమతి సీసాల పరమేశ్వరి,** W/o. శ్రీ సత్యనారాయణ, నెం.7-110, రాజా వీధి, కడియం, తూర్పు గోదావరి - 533126. **హామీదారు: శ్రీ పెరవలి శ్రీనివాస్ కుమార్,** S/o. శ్రీ శేష గిరి, S-122, సాయిబాబా దేవాలయం దగ్గర, చినకొండేపూడి, సీతానగరం, తూర్పు గోదావరి - 533287. **ఇంకా ఇక్కడ: శ్రీ మహాలక్ష్మి కిరాణా & జనరల్ స్టోర్,** చిన్నకొండపూడి, సీతానగరం, తూర్పు గోదావరి - 533287.

**డిమాండ్ నోటీసు తేదీ: 10-05-2023.** డిమాండ్ నోటీసు **లోన్ ఖాతా నంబర్:1401870001493** ప్రకారం క్లెయిమ్ చేయబడిన మొత్తం, **రూ.18,81,401/- 09-05-2023** నుండి తదుపరి వడ్డీతో పాటు దానిపై ఇతర ఖర్చులు **బకాయి మొత్తం : రూ.20,64,872/- 14-12-2023** నుండి తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఖర్చులు.

**ఆస్తి వివరణ : ఎ-షెడ్యూల్:** తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం సబ్-రిజిస్ట్రీ, సీతానగరం మండలం, చినకొండేపూడి గ్రామపంచాయతీ పరిమితులు, చినకొండేపూడి గ్రామం తాలూకా, R.S.నెం.524/5, 524/5, 524/5, 524/5, 524/5, 524 524/7B, 524/7C, 524/8, దీనిలో మధ్యలో ac. 0.57 సెంట్ల స్థలం 774 చదరపు గజాల ఖాళీ స్థలంలో స్టిల్ట్+G+4 పై అంతస్తులు, నిర్మాణంలో ఉన్న నివాస ఫ్లాట్‌లు "శ్రీనివాసం" పేరుతో మరియు శైలిలో ఉన్నాయి: తూర్పు : పెరిచేరియా ధర్మ తేజ యొక్క సైట్, మరియు పశువులు కానీ కోసూరి వెంకటరాజు తదితరులకు చెందినది. దక్షిణం : జాయింట్ పాసేజ్ వే, పశ్చిమం : సైటు మరియు రైస్ మిల్ ఆఫ్ పేరిచెరియా భారతి దేవి ఉత్తరం : పై సరిహద్దులలో కోసూరి సూర్యకాంతం మరియు ఇతరులకు చెందిన స్థలం మరియు గాజుల వీర వెంకట సత్యనారాయణకు చెందిన స్థలం: 774 చదరపు గజాలు ఇందులో అవిభక్త, పేర్కొనబడని మరియు అసమాన ఉమ్మడి వాటా 35.18 చదరపు గజాలు లేదా 29.413 చదరపు మీటర్ల స్థలం.

**B-షెడ్యూల్:** A-షెడ్యూల్ ప్రాపర్టీ పైన ఉన్న మొత్తానికి పైగా స్టిల్ట్+G+4 "శ్రీనివాసం" పేరుతో మరియు స్టైల్‌తో నిర్మాణంలో ఉన్న పై అంతస్తుల రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, దీనిలో 1264 చ.అడుగుల ప్లింత్‌తో గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్‌లో ఫ్లాట్ నెం.104 ప్రాంతం (సాధారణ ప్రాంతాలు, బాల్కనీలు మరియు కార్ పార్కింగ్‌తో సహా) సరిహద్దులుగా: తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఆకాశానికి తెరవండి, పశ్చిమం : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, సాధారణ ప్రాంతాలు, బాల్కనీలు, కార్ పార్కింగ్ మరియు సాధారణ ప్రాంతాలు, బాల్కనీ, కారు మరియు స్కూటర్ కోసం పార్కింగ్ మరియు తలుపులు, అల్మిరాలు, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ మరియు మోటారులో ఉమ్మడి హక్కులతో సహా పైన పేర్కొన్న సరిహద్దుల్లో 1264 చ.అడుగుల ప్లింత్ ఏరియా ఫ్లాట్. మరియు ఈజ్‌మెంటరీ హక్కులు.

**క్రమ సంఖ్య 3: రుణగ్రహీత: శ్రీ M. శ్రీనివాసు,** S/o. శ్రీ చంద్ర రావు డి.నెం.24-12-12/16 అంజనా టవర్స్ F-1, R.V నగర్ రాజమండ్రి, తూర్పు గోదావరి - 533105. **ఇంకా ఇక్కడ: S.D.M ఎంటర్‌ప్రైజెస్,** డో.నం.24-12-12/16 అంజనా టవర్స్ F -1, R.V నగర్, రాజమండ్రి, తూర్పు గోదావరి - 533105. **ఇంకా ఇక్కడ: శేఖరం ఎన్‌క్లేవ్,** S-1 2వ అంతస్తు, పేపర్ మిల్ దగ్గర కాటేరు గ్రామం, రాజమండ్రి, **సహ-రుణగ్రహీత: శ్రీమతి.ఎం.హేమలత,** W/o.శ్రీ M. శ్రీనివాసు డి.నెం.24-12-12/16 అంజనా టవర్స్ F-1, R.VR నగర్, రాజమండ్రి, తూర్పు గోదావరి - 533105. **ఇంకా వద్ద: శేఖరం ఎన్‌క్లేవ్,** S-1 2వ అంతస్తు, పేపర్ మిల్ దగ్గర కాటేరు గ్రామం, రాజమండ్రి. **హామీదారు: శ్రీ సైపు నాగయ్య,** S/o. శ్రీ S.రంగయ్య 1-100, మెయిన్ విలేజ్ గొల్లపూడి, విజయవాడ - 521225 (అయ్యప్ప దేవాలయం దగ్గర). **ఇంకా వద్ద:** రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్ రాయనపాడు, విజయవాడ.

**డిమాండ్ నోటీసు తేదీ: 14-03-2023.** డిమాండ్ నోటీసు **లోన్ ఖాతా నంబర్:1401870000033** ప్రకారం క్లెయిమ్ చేయబడిన మొత్తం, **రూ.3,64,102/- 10-03-2023** నుండి తదుపరి వడ్డీతో పాటు దానిపై ఇతర ఖర్చులు **బకాయి మొత్తం : రూ.4,50,287/- 15-12-2023** నుండి తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఖర్చులు.

**ఆస్తి వివరణ : ఐటెమ్ I - షెడ్యూల్ 'ఎ' (ఆస్తి వివరణ)** : రాజమండ్రి రూరల్, కాటేరు గ్రామ పంచాయితీ, కాటేరు గ్రామంలో, రిజిస్ట్రేషన్ సబ్-రిజిస్ట్రార్ ఆఫ్ పిడిమిగోయా రిజిస్ట్రార్‌లో ఉన్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్ రాజమండ్రి జిల్లా, Dr.నెం.8-47కి సమీపంలో, R.S.No.100 & 101ని కలిగి ఉంది, ప్లాన్‌లోని లేఅవుట్ సౌత్ సైడ్ ద్వారా ఇంటి ప్లాట్‌లుగా మార్చబడింది, దీనిలో లే అవుట్ ప్లాట్ నెం.44, మొత్తం విస్తీర్ణం కలిగి ఉంది 366.66 చ.గజాల స్థలం, ప్రతిపాదిత మరియు రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లను నిర్మించే శేఖరం అని పేరు పెట్టారు పశ్చిమం: లే అవుట్ రోడ్ 57.0 అడుగులు. ఉత్తరం: సైట్ శ్రీమతి సూరంపూడి, అలివమ్మ 60.0 అడుగులు, సరిహద్దుల్లో మొత్తం 366.66 చ.గజాలు లేదా 306.02 చ.మీ. స్థలంలో అసమానమైన, విభజించబడని మరియు ఉమ్మడి వాటాలు ఉన్నాయి. 31.81 చ.గజాలు లేదా 26.59 చ.మీటర్ల సైట్ అన్ని సులభ హక్కులతో.

**ఐటం II - షెడ్యూల్ 'B' (ఫ్లాట్ యొక్క వివరణ)** : శేఖరం ఎన్‌క్లేవ్ - రెసిడెన్షియల్ ఫ్లాట్ బేరింగ్ No.S-1 వద్ద ఉన్న ఆ మొత్తం ముక్క మరియు ఆస్తి పార్శిల్, (గ్రౌండ్+ఫస్ట్+మూడో)లో ఈశాన్య మూలలో ఉన్న ఫ్లాట్ రెండవ అంతస్తు మొత్తం 750 చదరపు అడుగుల విస్తీర్ణం (బాల్కనీలు మరియు సాధారణ ప్రాంతాలతో సహా) కలిగి ఉంది, ఇది 31.81 చ.గజాల అసమానమైన, అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి వాటా లేదా 26.59 చ.మీ. తూర్పు సరిహద్దు: ఆకాశానికి తెరువు, దక్షిణం: నివాస ఫ్లాట్ No.S-2 యొక్క కామన్ వాల్., పశ్చిమం: ప్రధాన ప్రవేశ ద్వారం మరియు సాధారణ కారిడార్. ఉత్తరం: ఓపెన్ టు స్కై.

**క్రమ సంఖ్య 4: రుణగ్రహీత: శ్రీ Md. షాహిన్షా,** S/o, Md. సుల్తాన్, 2/11, II అంతస్తు, వెంకటేశ్వర అపార్ట్‌మెంట్, కృష్ణ నగర్, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ -533 103. **ఇంకా ఇక్కడ: అస్టర్ ఎంటర్‌ప్రైజెస్,** షాప్ నెం.2, మున్సిపల్ కాంప్లెక్స్, జాంపేట్ మార్కెట్, రాజమండ్రి, ఆంధ్ర ప్రదేశ్ 533 103. **సహ-రుణగ్రహీత : శ్రీమతి మునవర్ సుల్తానా,** W/o, Md షాహిన్షా, 2/11, II అంతస్తు, వెంకటేశ్వర అపార్ట్‌మెంట్, కృష్ణా నగర్, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 533 103. **హామీదారు: శ్రీ ఆసిఫ్ ఖాన్,** S/o. ఖలీలుల్లా ఖాన్ D నం. 12-11-129/A, ఆర్యాపురం, రాజమండ్రి, 533 104. **ఇంకా వద్ద: మోడరన్ ఇంటీరియర్ సొల్యూషన్స్,** D.No.12-11-129/A, Dr. A.B. నాగేశ్వర్ రావు రోడ్, ఆర్య పురం - రాజమండ్రి 533 104.

**డిమాండ్ నోటీసు తేదీ: 25-08-2023. డిమాండ్ నోటీసు లోన్ ఖాతా నంబర్:1401870000467 ప్రకారం క్లెయిమ్ చేయబడిన మొత్తం, రూ.5,16,291/- 18-08-2023 నుండి తదుపరి వడ్డీతో పాటు దానిపై ఇతర ఖర్చులు బకాయి మొత్తం : రూ.5,41,410/- 15-12-2023** నుండి తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఖర్చులు.

**ఆస్తి వివరణ** : షెడ్యూల్ A (సైట్) : తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, ప్రస్తుతం రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్‌లో, రాజమండ్రి మునిసిపల్ 10వ వార్డు, ప్రస్తుతం 11వ వార్డులో, కృష్ణా నగర్‌లో T.S. నం.724/1,2,3, మరియు 4 మరియు 725/3 5460 చదరపు గజాల స్థలంలో దక్షిణం వైపు 1985 చదరపు గజాల స్థలంలో T.S.No.724/1, 2, 3 మరియు 4లో G+3 అపార్ట్‌మెంట్ నిర్మించబడింది., మరియు 725/3 విస్తీర్ణంలో 5460 చదరపు గజాల స్థలం దాని దక్షిణం వైపు 1985 చదరపు గజాల స్థలం, దీనిలో G+3 అపార్ట్‌మెంట్ ఒక బ్లాక్‌లో "శ్రీ వెంకటేశ్వర అపార్ట్‌మెంట్స్" పేరుతో మరియు శైలిలో తూర్పు సరిహద్దులో నిర్మించబడింది: ఇల్లు సైట్ ఇతరులకు చెందినది, పశ్చిమం: వియ్యపు రమణారావు స్థలం, ఉత్తరం: కందుల ప్రజల స్థలం, దక్షిణం: వియ్యపు అప్పల స్వామి మరియు రోడ్డు. పైన పేర్కొన్న సరిహద్దుల పరిధిలో 1985 చదరపు గజాల సైట్ I, ఇది 1/56వ వంతులో 35.45 చదరపు గజాల విస్తీర్ణంలో లేదా 29.639 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అన్ని సాధారణ మరియు సులభతర హక్కులతో కూడిన ఉమ్మడి హక్కులు.

**షెడ్యూల్ B(ఫ్లాట్)** : D.No.18-11-7 బేరింగ్ 2వ అంతస్తులోని 'A' బ్లాక్‌లో G + 3తో "శ్రీ వెంకటేశ్వర అపార్ట్‌మెంట్స్" పేరు మరియు శైలిలో సైట్ మరియు భవనం యొక్క ఎగువ 'A' షెడ్యూల్ ఆస్తి /8/82 ఫ్లాట్ నెం.S-11 కలిగి 925 Sft ప్లింత్ ఏరియా (ప్లింత్ మరియు సాధారణ ప్రాంతాలు, బాల్కనీలు మరియు పార్కింగ్ ఏరియాతో సహా) ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : ఫ్లాట్ No S-10, పశ్చిమం : ఫ్లాట్ No S-12, ఉత్తరం : ఓపెన్ స్పేస్, దక్షిణం : ఓపెన్ స్పేస్, పైన ఉన్న 925 SFT ప్లింత్ ఏరియాతో (ప్లింత్ మరియు సాధారణ ప్రాంతాలు, బాల్కనీలు మరియు పార్కింగ్ ఏరియాతో సహా) తలుపులు మరియు కిటికీలతో పాటు అన్ని నిర్మాణాలు విద్యుత్ సేవల కనెక్షన్ నెం.62455, వాటర్ ట్యాప్, 1/56వ పైన పేర్కొన్న A మరియు B షెడ్యూల్ ప్రాపర్టీలపై 2 HP మోటార్ ఇన్‌గ్రెస్ మరియు ఆక్రమణ హక్కులు, నీటి హక్కులు మొదలైనవి ఉమ్మడి హక్కు

తేదీ : 15-12-2023, 16-12-2023

అధీకృత అధికారి
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

సూర్య
విజయవాడ
మంగళవారం
19 డిసెంబర్ 2023


# అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం ఆసుపత్రి పాలు


● కరాచీ ఆసుపత్రిలో చేరిన దావూద్ ఇబ్రహీం ● ఈ విషయాన్ని వెల్లడించిన పాక్ జియో టీవీ ● అతడిపై విష ప్రయోగం జరిగిందని సోషల్ మీడియాలో కథనాలు



కరాచీ : పాక్‌లో తలదాచుకుంటున్న ముంబయి అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం ఆసుపత్రి పాలైనట్లు తెలుస్తోంది. విష ప్రయోగం కారణంగా అతని ఆరోగ్యం క్షీణించినట్లు వదంతులు బయలుదేరాయి. దావూద్ ఇబ్రహీం కరాచీ ఆసుపత్రిలో చేరినట్లు పాక్ జియో టీవీ తెలియజేసింది. అతనిడిపై విష ప్రయోగం జరిగినట్లు వ్యాపిస్తున్న వదంతుల గురించి కూడా ప్రస్తావించింది. 1996లో ముంబయి వరుస పేలుళ్లకు కారకుడైన దావూద్ ఇబ్రహీం కరాచీలో తలదాచుకుంటున్న విషయం విదితమే. పాక్ సాయంతో దావూద్ భారత్‌తో పాటు అంతర్జాతీయ దర్యాప్తు సంస్థలకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. 2003లో అతనిపై గ్లోబల్ టెర్రరిస్టుగా ముద్ర పడింది. దావూద్ 1955లో మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో జన్మించాడు. ఆ తరువాత కుటుంబం సహా ముంబయికి వలస వెళ్లాడు. 1970 దశకంలో ముంబయి అండర్‌వరల్డ్‌లో అతడు అంచలంచెలుగా ఎదిగాడు. క్రమంగా తన పరపతి పెంచుకుంటూ వెళ్లాడు. కనీ వినీ ఎరుగని దారుణాలకు పాల్పడే అతని గ్యాంగ్‌కు అప్పట్లో డీ-కంపెనీగా పేరు స్థిరపడింది.

## భారత్‌లో మళ్లీ కరోనా కలకలం

● మొన్న కొత్తగా వెలుగులోకొచ్చిన 335 కేసులు ● కరోనా బారిన పడి కేరళలో నలుగురు, యూపీలో ఒకరి మృతి ● మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1,701గా ఉందన్న ఆరోగ్య మంత్రిత్వశాఖ



న్యూఢిల్లీ : భారత్‌లో మళ్లీ కరోనా కలకలం మొదలైంది. ఆదివారం దేశవ్యాప్తంగా 335 కొత్త కరోనా కేసులు వెలుగులోకి వచ్చాయి. మరి ఐదుగురు కరోనాతో మరణించారు. ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 1701గా ఉందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ తాజాగా వెల్లడించింది. మృతుల్లో నలుగురు కేరళ వాసులు కాగా ఉత్తర ప్రదేశ్‌లో ఒక వ్యక్తి కరోనాతో కన్నుమూశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఇప్పటి వరకు దేశంలో మొత్తం 4.50 కోట్ల కరోనా కేసులు వెలుగు చూశాయి. 4.46 కోట్ల మంది కరోనా నుంచి కోలుకున్నారు. దీనితో, జాతీయ సగటు రికవరీ రేటు 98.81 శాతంగా నమోదైంది. కొవిడ్ మరణాల సంఖ్య 5,33,316గా ఉంది. అంతే కాకుండా, ఇప్పటి వరకు 220.67 కోట్ల కొవిడ్ టీకా డోసులు పంపిణీ చేశారు.

**కేరళలో కొత్త వేరియంట్ :** కేరళలో ఇటీవల కొత్త కరోనా సబ్ వేరియంట్ జేఎన్.1 వెలుగు చూసిన విషయం విదితమే. సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్షియమ్ జరుపుతున్న అధ్యయనంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. కన్సార్షియం జరిపిన జీనోమిక్ పరీక్షల్లో 79 ఏళ్ల మహిళ జేఎన్.1 సబ్ వేరియంట్ బారిన పడినట్లు తేలింది.

## దేశవ్యాప్తంగా 19 చోట్ల ఎన్ఐఏ సోదాలు

● ఒక్క కర్నాటకలోనే 11 చోట్ల అధికారుల తనిఖీలు ● ఝార్ఖండ్, మహారాష్ట్ర, ఢిల్లీలో గాలిస్తున్న ఎన్ఐఏ ● ఇటీవల మహారాష్ట్రలో 40 చోట్ల దాడులు చేసిన అధికారులు




న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా మొత్తం 19 చోట్ల నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) అధికారులు సోమవారం సోదాలు చేస్తున్నారు. ఇస్లామిక్ టెర్రర్ గ్రూపు ఐసిస్ నెట్‌వర్క్‌ను ఛేదించే క్రమంలో ఈ దాడులు జరుపుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఒక్క కర్నాటకలోనే మొత్తం 11 చోట్ల అధికారులు తనిఖీలు సాగిస్తుండగా, మహారాష్ట్ర, ఝార్ఖండ్, ఢిల్లీలోనూ పలు చోట్ల దాడులు చేస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇటీవల మహారాష్ట్రలోని 40 చోట్ల అధికారులు సోదాలు చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రక్రియలో భాగంగా పెద్ద మొత్తంలో ఆయుధాలు, నగదు, పలు డిజిటల్ పరికరాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలో ఉగ్రవాద కార్యకలాపాలు విస్తరించేందుకు పని చేస్తున్న 15 మందిని అరెస్టు చేశారు. వారిలో ఒకరు ఐసిస్ సానుభూతిపరుడని, యువతను ఐసిస్‌లో చేరుస్తున్నాడని గుర్తించారు. నిందితుడిని మరింత లోతుగా విచారించి సేకరించిన సమాచారంతో అధికారులు తాజా దాడులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ దాడులకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియవలసి ఉంది.

## 20 ఏళ్ల నాటి అన్‌సీన్ ఫోటో షేర్ చేసిన కేటీఆర్

**ట్విట్టర్ వేదికగా భార్యకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి**



తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ మాధ్యమంగా తన భార్య శైలిమకు 20వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా వెన్నుముకలాగా తనకు మద్దతుగా నిలుస్తూ.. ఈ ప్రయాణంలో గొప్ప భాగస్వామిగా నిలిచినందుకు, ఇద్దరు అందమైన పిల్లల్ని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రయాణం ఇలాగే కలకాలం సాగాలని కోరుతున్నానని పేర్కొన్నారు. నా అందమైన భార్య శైలిమకు 20వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు. గత రెండు దశాబ్దాలుగా నాకు మద్దతుగా నిలిచినందుకు, నాకు ఇద్దరు అందమైన పిల్లలు ఇచ్చినందుకు, ఈ ప్రయాణంలో గొప్ప భాగస్వామిగా ఉన్నందుకు ధన్యవాదాలు. మన బంధం ఇలాగే కొనసాగాలని కోరుతూ.. అంటూ కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా.. 20 ఏళ్ల నాటి తన పెళ్లి ఫోటోతో పాటు పిల్లలతో కలిసి దిగిన మరొక ఫోటోను ఆయన షేర్ చేశారు.

## సీపీఐతో పొత్తు వల్లే తెలంగాణలో అధికారం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సీపీఐ నేత నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. సీపీఐతో పొత్తు వలనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బతికుండగానే ఏపీ సీఎం జగన్ సమాధి కట్టుకున్నారని హాట్ కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అధికార మార్పిడి ఖాయమని నారాయణ స్పష్టం చేశారు. ధరణి పేరుతో కేసీఆర్ చేసిన మోసం కంటే జగన్ ఎక్కువ తప్పులు చేస్తున్నారన్నారు. తెలంగాణ, ఏపీలో ఒక్కో లోక్‌సభ స్థానంలో సీపీఐ పోటీ చేస్తుందన్నారు. కమ్యూనిస్టులతో పొత్తు లేకపోవడం వల్లే మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోయిందన్నారు. కాంగ్రెస్ జాతీయ నాయకత్వం దీన్ని గుణపాఠంగా తీసుకోవాలని తెలిపారు. రాజస్తాన్, ఛత్తీస్ ఘడ్, మధ్యప్రదేశ్లో కాంగ్రెస్ ఒంటెద్దు పోకడల వల్లే ఓడిపోయిందన్నారు. తెలంగాణలో అందరినీ కలువుకుపోయింది కాబట్టి కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు. ఇండియా కూటమి ఎంత అవసరమో.. కూటమిలోని భాగస్వామ్య పక్షాలను కలువుకొని పోవడం కాంగ్రెస్‌కు అంత ముఖ్యమని చెప్పుకొచ్చారు. పాస్‌బుక్‌లో జగన్ ఫోటోలు ఎందుకు? శాశ్వత ముఖ్యమంత్రి కాదు కదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో సీఎం జగన్ సమాధి రాయి వేసుకున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డిపై ప్రజలు తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. బీజేపీ తెలుగు ప్రజానీకానికి వ్యతిరేకంగా ఉందన్నారు.

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

తెలంగాణ బ్యూరోప్రతినిధి:నగరంలో నార్కోటిక్ బ్యూరో అధికారులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భారీగా డ్రగ్స్‌ని పట్టుకున్నారు. ఎస్సార్‌నగర్‌లోని సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో నార్కోటిక్ బ్యూరో అధికారులు డ్రగ్స్‌ని స్వాధీన పరుచుకున్నారు. బర్త్ డే పార్టీ కోసం గోవా నుంచి యువకులు డ్రగ్స్ తీసుకువచ్చారు. పట్టుబడిన నిందితులది నెల్లూరు జిల్లా అని నార్కోటిక్ బ్యూరో తెలిపింది. 12 మంది ఇంజనీరింగ్ విద్యార్థులతో పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను అరెస్ట్ చేసినట్లు నార్కోటిక్ బ్యూరో చెప్పింది. ప్రేమ్ చంద్ బర్త్ డే కోసం గోవా నుంచి సంపత్ డ్రగ్స్ తెప్పించాడు. 30 మంది కోసం డ్రగ్స్ పార్టీని ప్రేమ్ చంద్ ఏర్పాటు చేశారు. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంజనీర్లు అందరూ కలిపి ఈ పార్టీ చేసుకున్నట్లు సమాచారం

## పార్లమెంట్ నుంచి

# 77 మంది ఎంపీల సస్పెన్షన్

● లోక్ సభ నుంచి 30 మంది, రాజ్యసభ నుంచి 47 మంది ● శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్ ● ఇటీవల లోక్ సభలోకి చొరబడిన ఇద్దరు వ్యక్తులు ● పొగ వదిలి తీవ్ర కలకలం సృష్టించిన వైనం ● ఇది కేంద్రం భద్రత వైఫల్యం అని ప్రతిపక్షాల ధ్వజం ● నిన్న కూడా దద్దరిల్లిన లోక్ సభ ● సస్పెండైన వారిలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత అధిర్ రంజన్ చౌదరి



న్యూఢిల్లీ : ఇటీవల లోక్ సభలోకి చొరబడిన ఇద్దరు వ్యక్తులు టియర్ గ్యాస్ వదిలి తీవ్ర కలకలం సృష్టించడం విదితమే. అయితే, హై సెక్యూరిటీ ఉండే పార్లమెంట్ భవనంలోకి కొత్త వాళ్లు ఎలా ప్రవేశించారని అంటూ ప్రతిపక్షాలు మండి పడుతున్నాయి. పార్లమెంట్ భవనంలో ఎంపీల భద్రత ఒట్టి డొల్ల అని కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నాయి. పార్లమెంటు శీతాకాల సమావేశాలు కొనసాగుతుండగా, కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రతిపక్షాలు లోక్ సభ, రాజ్యసభల్లో ఈ అంశంపై నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. రభస సద్దుమణగని నేపథ్యంలో ఉభయ సభల నుంచి 77 మంది సభ్యులను సస్పెండ్ చేశారు. లోక్‌సభ నుంచి 30 మందిని, రాజ్యసభ నుంచి 47 మందిని సస్పెండ్ చేశారు. భద్రత వైఫల్యం అంశంపై సోమవారం కూడా లోక్ సభ దద్దరిల్లింది. దానితో, 30 మంది ప్రతిపక్ష సభ్యులను శీతాకాల సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేశారు. సస్పెండైన వారిలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత అధిర్ రంజన్ చౌదరి కూడా ఉన్నారు. దీనిపై కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ స్పందించారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షాల పట్ల అణచివేత ధోరణి అవలంబిస్తోందని కేంద్రంపై మండి పడ్డారు. పార్లమెంట్ సభ్యుల నైతిక హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. సభా సమావేశాలను నిర్వహించాలన్న ఉద్దేశం అధికార పక్షానికి ఏమాత్రం లేదన్న విషయం ఇటువంటి చర్యల ద్వారా స్పష్టం అవుతోందని గొగోయ్ అన్నారు. కాగా, ప్రతిపక్షాల ఆందోళనల కారణంగా లోక్ సభ సోమవారం పూర్తిగా వాయిదా పడింది. అవే పరిస్థితుల కారణంగా రాజ్యసభను కూడా సోమవారం పూర్తిగా వాయిదా వేశారు.

## తమిళనాడులో రాత్రి అంతా కుమ్మేసిన వర్షం

● నాలుగు జిల్లాలు అతలాకుతలం ● స్కూళ్ల మూసివేత, పదుల సంఖ్యలో రైళ్లు రద్దు ● ప్రభావిత జిల్లాలకు మంత్రులను పంపిన ప్రభుత్వం ● సహాయక చర్యలు ప్రారంభం



చెన్నై : కుండపోత వర్షంతో తమిళనాడు అతలాకుతలం అయింది. ఆదివారం పొద్దుపోయిన తరువాత ప్రారంభమైన వర్షం సోమవారం తెల్లవారు జాము వరకు అలుపన్నదే లేకుండా కురిసింది. ఫలితంగా కన్యాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి, తేన్‌కాశి జిల్లాలకు ప్రభుత్వం రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం కొమొరిన్ ప్రాంతం, దాని పరిసర ప్రాంతాలపై తుపాను ప్రసరణ ఉందని, ఇది మధ్య-ట్రోపోస్పిరిక్ స్థాయుల వరకు విస్తరించి ఉందని వాతావరణ విభాగం తెలిపింది. కుండపోత వర్షం కారణంగా పైన పేర్కొన్న నాలుగు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీనితో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. రైల్వే ట్రాక్‌ల పైకి నీళ్లు చేరడంతో పదుల కొద్దీ రైళ్లను రద్దు చేశారు. మరి కొన్నింటిని తాత్కాలికంగా రద్దు చేశారు. భారీ వర్షంతో అప్రమత్తమైన ప్రభుత్వం ప్రభావిత నాలుగు రాష్ట్రాలకు మంత్రులను పంపింది. అధికారులు ఇప్పటికే సహాయక కార్యక్రమాలు ప్రారంభించారు.

## విశ్వకర్మ యోజన గొప్ప పథకం

● బీజేపీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆలే భాస్కర్ ● కుల వృత్తులను ప్రోత్సహించడమే మోడీ లక్ష్యం ● బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జేనవాడే సంగప్ప ● నారాయణఖేడ్‌లో విశ్వకర్మ యోజన అవగాహన సదస్సుకు భారీ స్పందన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం పేద యువకుల్లో స్వయం ఉపాధిని పెంచుతుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప అన్నారు. విశ్వకర్మ యోజన వల్ల కుల వృాఎత్తుల పై ఎంతో గౌరవం పెరుగుతుందని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలే భాస్కర్ అన్నారు. నారాయణఖేడ్లో విశ్వకర్మ యోజన అవగాహన సదస్సులో పాల్గొని నాయకులు ఈ పథకం గొప్పతనాన్ని వివరించారు. ఖేడ్ లో సంగప్ప అధ్యక్షతన జరిగిన విశ్వకర్మ యోజన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలే భాస్కర్ ఈ పథకాన్ని ఉత్సాహ వంతులైన యువతీ యువకులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో యువతీ యువకులు ఈ పథకం ద్వారా రుణాన్ని పొంది తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఎంతో ఉపయోగపడుతుందని భాస్కర్ అన్నారు. యువకుల్లో స్వయం ఉపాధి మాత్రమే కాకుండా మరికొంతమందికి ఉపాధి కల్పించే విధంగా యువతను ఈ విశ్వకర్మ యోజన ప్రోత్సహిస్తుందని సంగప్ప వివరించారు. 18 రకాల చేతి వృాఎత్తులకు ఈ విశ్వకర్మ యోజన రుణం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, సంజయ్, శ్రీనివాస్, సాయిరాం తోపాటు భారీ సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎన్నికలపై హైకోర్టులో విచారణ

**తదుపరి విచారణ 21కి వాయిదా**




తెలంగాణ బ్యూరోప్రతినిధిః సింగరేణి ఎన్నికలపై విచారణను హైకోర్టు ఈనెల 21కి వాయిదా వేసింది. సింగరేణి ఎన్నికలపై సోమవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఇంధన శాఖ ఈ పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికలను డిసెంబర్ 27కు బదులు వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించాలని పిటిషన్ దాఖలైంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన నేపథ్యంలో ఎన్నిక నిర్వహణకు సమయం కావాలని యూనియన్ తరపున సినియర్ కౌన్సిల్ కోర్టును కోరారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా సింగరేణి ఎన్నికలు నిర్వహిస్తామని గతంలో చెప్పారు కదా అన్న విషయాన్ని హైకోర్టు గుర్తుచేసింది. అయితే సింగరేణి ఎన్నికలు నిర్వహించేందుకు సమయం కావాలని యూనియన్ కోరడంతో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణ ఈనెల 21కి వాయిదా వేసింది.

## పీఏసీలో పలు అంశాలపై చర్చ: షబ్బీర్ అలీ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మూడు గంటల పాటు జరిగిన పీఏసీ సమావేశంలో పలు అంశాలపై చర్చించామని.. మూడు తీర్మానాలు చేశామని పీఏసీ కన్వీనర్ షబ్బీర్ అలీ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామి అయిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపామన్నారు. ప్రచారానికి వచ్చిన ఏఐసీసీ అగ్రనాయకులందరికి ధన్యవాదాలు తెలిపామన్నారు. సోనియా గాంధీ తెలంగాణ నుంచి పార్లమెంట్‌కు పోటీ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశామని తెలిపారు. అలాగే 6 హామీల అమలుపై చర్చ చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితి గతులపై భట్టి విక్రమార్క వివరించారని.. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో చర్చ పెట్టనున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ అవకతవకలపై చర్చ జరిపామన్నారు. రేషన్ కార్డు, ఆసరా పెన్షన్, మహిళలకు రూ.2500, ఇందిరమ్మ గృహాలు, గ్యాస్ ధర రూ.500పై చర్చించినట్లు చెప్పారు. ఈ నెల 28 నుంచి గ్రామ సభలు పెట్టి అర్హులను ఎంపిక చేస్తామన్నారు. లోక్ సభ ఎన్నికల కోసం పార్లమెంటుల వారీగా ఇన్‌చార్జిలను నియమించినట్లు షబ్బీర్ అలీ వెల్లడించారు. పీఏసీ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ.. నామినేటెడ్ పదవుల భర్తీపై చర్చించామన్నారు. పార్టీ కోసం కష్టపడ్డవారికి నామినేటెడ్ పదవులు దక్కుతాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి 6 హామీలు అందజేస్తామని స్పష్టం చేశారు

## ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన మందిరాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

● వారణాసిలో 'స్వరవేద్ మహా మందిర్ ధామ్' నిర్మాణం ● ఏకకాలంలో 20 వేల మంది ధ్యానం చేసుకునే సదుపాయం ● ఏడు అంతస్తుల్లో భారీ నిర్మాణం



వారణాసి : ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అతి పెద్ద ధ్యాన మందిరాన్ని సోమవారం ప్రారంభించారు. వారణాసిలో 'స్వరవేద్ మహా మందిర్ ధామ్' పేరిట ఈ ధ్యాన మందిరం నిర్మించారు. ఇక్కడ ఏకకాలంలో 20 వేల మంది ధ్యానం చేసుకోవచ్చు. ఈ ధ్యాన మందిరాన్ని ఏడు అంతస్తుల్లో నిర్మించారు. రామాయణ, మహాభారత కావ్యాలను ప్రతిబింబించే కళాకృతులు ఈ మహా మందిరంలో అడుగడుగునా దర్శనమిస్తాయి. ఈ ధ్యాన మందిరం నిర్వాహకులు స్వతంత్ర దేవ్ మహరాజ్, విజ్ఞానంద్ దేవ్ మహరాజ్ దీనికి సంబంధించిన విశేషాలను ప్రధాని మోడీకి వివరించారు. ధ్యాన మందిరం పైకప్పు కమలం ఆకృతిలో ఉండడం ప్రధాని మోడీని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా పాల్గొన్నారు. యోగి ఆదిత్యనాథ్‌తో కలసి మోడీ ధ్యాన మందిరం మొత్తం కలియదిరిగారు.

వారణాసి నుంచి మరో వందే భారత్ రైలును ప్రారంభించిన ప్రధాని మోడీ

ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో వారణాసి నుంచి దేశ రాజధాని ఢిల్లీకి వందే భారత్ రైలును ప్రారంభించారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ సెమీ హైస్పీడ్ రైలుకు మోడీ పచ్చ జెండా ఊపారు. అంతే కాదు. కొన్ని గూడ్స్ రైళ్లను కూడా మోడీ ప్రారంభించారు. వారణాసి-ఢిల్లీ మార్గంలో ఇప్పటికే ఒక వందే భారత్ రైలు నడుస్తోంది. ఆ రూట్‌లో రద్దీని దృష్టిలో ఉంచుకుని మరొక వందే భారత్‌ను ప్రవేశపెట్టారు. తాజాగా ప్రధాని ప్రారంభించిన వందే భారత్ రైలులో అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయి. వైఫై, బయో వాక్యూమ్ టాయిలెట్లు (టచ్ ఫ్రీ), ప్రతి సీటు వద్ద చార్జింగ్ పాయింట్, టచ్ బేస్డ్ రీడింగ్ లైట్లు, జీపీఎస్‌తో కూడిన కమ్యూనికేషన్ వ్యవస్థ, డిఫ్యూజ్డ్ ఎల్ఈడీ లైట్లు పొందుపరిచారు.

## మెక్సికోలో క్రిస్మస్ వేడుకల్లో దారుణం

● దుండగీడు కాల్పుల్లో 16 మంది మృతి ● క్రిస్మస్ పార్టీ నుంచి వస్తున్నవారిపై కాల్పులు జరిపిన దుండగీడు ● ఈవెంట్ హాల్ నుంచి బయటకు వస్తుండగా తుపాకీతో కాల్పులు ● మొన్న తెల్లవారు జామున సాల్వాటియెర్రా పట్టణంలో చోటు చేసుకున్న దారుణం



మెక్సికో సిటీ : మెక్సికోలో కాల్పుల మోత మోగింది. గువానాజువాటో రాష్ట్రంలోని సాల్వాటియెర్రా పట్టణంలో ఆదివారం తెల్లవారు జామున క్రిస్మస్ సీజన్ పార్టీ నుంచి ఇళ్లకు తిరిగి వెళుతున్నవారిపై ఒక దుండగీడు కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో 16 మంది మృత్యువాతపడ్డారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పోసాడా అని పిలిచే క్రిస్మస్ పార్టీ తరువాత ఈవెంట్ హాల్ నుంచి జనం బయటకు వస్తున్న సమయంలో దుండగీడు కాల్పులకు తెగబడ్డాడని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. కాగా, మెక్సికోలోని సలామాంకా నగరంలో జరిగిన మరొక కాల్పుల ఘటనలో నలుగురు వ్యక్తులు మరణించారు. కానీ, ఆ ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదు. ఇది ఇలా ఉండగా, మెక్సికో రాజధాని మెక్సికో సిటీకి నైరుతి దిశలో 130 కిలో మీటర్ల దూరంలో ఉన్న టెక్స్‌కల్‌టిట్లాన్ గ్రామంలో చోటు చేసుకున్న ఘర్షణ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సాయుధులు, క్రిమినల్ గ్యాంగ్, స్థానికుల మధ్య ఘర్షణతో అక్కడ హింస చెలరేగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారని పోలీసులు తెలిపారు. వేట కొడవళ్లు, వేట తుపాకీలతో దాడులు చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియా మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి.

## తిరుమల సమాచారం

### శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం విస్తృత ఏర్పాట్లు

● టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి ● 10 రోజుల్లో ఎప్పుడు దర్శించుకున్నా ఒకే ఫలితం ● శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు



తిరుమల మేజర్ న్యూస్ : వైష్ణవాలయాల సంప్రదాయాలను పాటిస్తూ తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 23 నుంచి జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ద్వారం 10 రోజుల పాటు తెరచి ఉంచి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామని, ఇందుకోసం విస్తృాఎత ఏర్పాట్లు చేపడుతున్నామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లపై వివిధ విభాగాధిపతుతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 23న తెల్లవారుజామున 1.45 గంటలకు వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభించి, జనవరి ఒకటో తేదీ రాత్ర 12 గంటలకు మూసివేస్తామన్నారు. అదేవిధంగా ఇతర వివరాలను ఈవో తెలియజేశారు.తిరుమలలోని క్యూలైన్లలో ఎక్కువ సేపు వేచి ఉండకుండా శ్రీవారి దర్శనం చేసుకోవడానికి వీలుగా ఈ నెల 22వతేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి తిరుపతిలోని 9 కేంద్రాలలో 90 కౌంటర్ల ద్వారా కోటా పూర్తయ్యేంత వరకు మొత్తం 4,23,500 సర్వదర్శనం టోకెన్లు జారీ చేస్తామని తెలిపారు. తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, గోవిందరాజస్వామి సత్రాలు, భూదేవి కాంప్లెక్స్, రామచంద్ర పుష్కరిణి, ఇందిరా మైదానం, జీవకోన హైస్కూల్, బైరాగిపట్టెడలోని రామానాయుడు హైస్కూల్, ఎంఆర్ పల్లిలోని జడ్పి హైస్కూల్లో ఉచితంగా సర్వదర్శన టోకెన్లు జారీ చేయనున్నట్లు వెల్లడించారు.


### తిరుమలకు చేరుకున్న ఏపీ రాష్ట్ర గవర్నర్



తిరుమల మేజర్ న్యూస్ : శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సోమవారం తిరుమలకు చేరుకున్నారు. ఆయనకు స్థానిక పద్మావతి అతిథి భవనాల ప్రాంతంలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి వసతి ఏర్పాట్లను చేపట్టారు. రాత్రి తిరుమలలో విడిది చేసి మంగళవారం ఉదయం స్వామివారిని దర్శించుకోమన్నారు.

# యాక్షన్ థ్రిల్లర్ సలార్ సీజ్‌ఫైర్ ట్రైలర్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్ సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్. అన్‌కాంప్రమైజ్డ్ బడ్జెట్‌తో అందరూ ఆశ్చర్యపోయే ప్రొడక్షన్ వేల్యూస్‌తో సినిమాలను నిర్మిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది. మోస్ట్ అవెయిటెడ్ మూవీగా అనౌన్స్మెంట్ రోజు నుంచే ఎప్పుడెప్పుడు సినిమా వస్తుందా అనేంత రేంజ్‌లో ఎక్స్‌పెక్టేషన్స్‌ను పెంచిన ఈ సినిమా డిసెం బర్ 22న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. సినిమాపై ఎక్స్‌పెక్టేషన్స్ ఆకాశాన్నంటింది. మేకర్స్ ఈ మూవీ నుంచి రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. ఇద్దరు పిల్లల మధ్య స్నేహం.. వారు పెరిగి పెద్దయిన తరువాత కాన్సార్ ప్రాంతానికి రాజు కావాలనుకున్న వాడిపై శత్రు వులు దాడి చేస్తే తన స్నేహితుడి కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాటం చేసే మరో స్నేహితుడు దేవా కథే సలార్ సీజ్ ఫైర్ అని స్పష్టమవుతుంది. ఇప్పటికే ఆకాశాన్నంటుతున్న అంచనాలు రిలీజ్ ట్రైలర్‌తో మరింత పీక్స్‌కి చేరుకున్నాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ ట్రైలర్, టీజర్, సూరీడే సాంగ్లకు ఎక్స్‌ట్రా ర్డినరీ రెస్పాన్స్‌ని రాబట్టుకున్నాయి. సలార్ సీజ్ ఫైర్ కేవలం యాక్షన్ సినిమాయే కాదు.. అంతకు మించి ఎమోషనల్ కంటెంట్ ఉంటుందని ఆడియెన్స్‌కి క్లియర్‌గా తెలుస్తోంది. డిసెంబర్ 22న హోం బలే సంస్థ ఇప్పుడు ఆడియెన్స్‌కి అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేందుకు రెడీగా ఉంది. క్రిస్మస్ సీజన్స్‌లో సలార్ సినిమాను రిలీజ్ చేయడంతో ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి.




# డంకీ ప్రమోషన్స్ కోసం దుబాయ్‌లో ఎస్ఆర్కే సందడి



బాలీవుడ్ కింగ్ ఖాన్ షారూక్, సక్సెస్ఫుల్ డైరెక్టర్ రాజ్కుమార్ హిరాని కాంబినేషన్లో రూపొందిన భారీ చిత్రం డంకీ. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 21న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. సినిమా ప్రమోషన్స్ శరవేగంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా బాద్షా షారూక్ గ్లోబల్ విలేజ్ దుబాయ్ని చేరుకున్నారు. సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమాపై అంచనాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. దుబాయ్ చేరుకుని డంకీ ప్రమోషన్స్ చేసే క్రమంలో షారూక్ ఖాన్కి అక్కడి ప్రజల నుంచి ఘనమైన స్వాగతం లభించింది. దుబాయ్లో డంకీ ప్రమోషన్స్ చేస్తున్న షారూక్ దుబాయ్ డెయిరా సిటీ సెంటర్ను సందర్శించారు. అక్కడ వి.ఓ.ఎక్స్ సినిమాస్లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కింగ్ ఖాన్ని చూసిన ఫ్యాన్స్ తెగ హంగామా చేశారు. బాద్షాకు అద్భుతమైన స్వాగతాన్ని పలికారు. ఈవెంట్కి వచ్చిన ప్రజల నినాదాలతో ఆడిటోరియం మారుమోగింది. బిగ్గెస్ట్ సూపర్స్టార్లో ఒకరైన షారూక్ ఖాన్కి గొప్పగా స్వాగతం పలకటానికి దుబాయ్లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. గ్లోబల్ విలేజ్ దుబాయ్లోని ప్రేక్షకులకు డంకీ ఫీవర్ పట్టుకుంది. వారు కూడా లుట్ పుట్ గయా.. అంటూ పాడుకుంటున్నారు. డంకీ చిత్రంలో టాలెంటెడ్ ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు. బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్ సహా బాలీవుడ్ బాద్ షా షారూక్ ఖాన్ ప్రేక్షకుల హృ ఎదయాలను దోచుకోనున్నారు. ఏ జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్టైన్మెంట్, రాజ్కుమార్ హిరాణి ఫిల్మ్స్ బ్యానర్స్ సమర్పణలో రాజ్ కుమార్ హిరాణి, గౌరి ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# రేపే మాస్ ఈగల్

మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం 2024లో విడుదలవుతున్న భారీ అంచనాలున్న సినిమాల్లో ఒకటి. టీజర్ విడుదలైన తరువాత క్రేజ్ నెక్స్ట లెవల్ కి చేరుకుంది. ఇటివలే విడుదల చేసిన ఈగల్ ఊర మాస్ అంథమ్ ఆడు



మచ్చా పాట చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఇప్పుడు మేకర్స్ ఈగల్ ట్రైలర్ అప్డేట్ ఇచ్చారు. ప్రేక్షకులు, అభిమానులు ఎంతగానో ఎదురుచుస్తున్న ఈగల్ ట్రైలర్ డిసెంబర్ 20న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ట్రైలర్ రిలీజ్ డేట్ పోస్టర్ లో రవితేజ పెద్ద మిషన్ గన్ తో ఫైర్ చేసున్న టెర్రిఫిక్ లుక్ లో కట్టిపడేశారు.

# హాయ్ నాన్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు

నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న' మ్యాజికల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. వైర ఎంటర్‌టైన్మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయమయ్యారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించగా, బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించింది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. డిసెంబర్ 7న గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించింది. ప్రేక్షకులతో పాటు విమర్శకులు, ప్రముఖుల ప్రశంసలు అందుకుంటూ అద్భుతమైన కలెక్షన్స్‌తో అన్ని చోట్ల సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్‌గా బ్లాక్ బస్టర్ సక్సెస్ సెలబ్రేషన్స్‌ని నిర్వహించింది. ఈ వేడుకలో హీరో నాని చేతుల మీదగా చిత్ర యూనిట్ సభ్యులకు మెమెంటోలు అందించారు. బ్లాక్ బస్టర్ నాన్న సెలబ్రేషన్స్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. హాయ్ నాన్న జర్నీ వీడియో చూసినప్పుడు ఇన్ని చోట్ల తిరిగామా అనిపించింది. ఇది చాలా స్పెషల్ ఫీలింగ్. సినిమా విజయం తర్వాత జరువుకునే ఇలాంటి వేడుకలో ఒకరికి ఒకరు థాంక్స్ చెప్పుకోవడం చాలా ఆనందాన్ని ఇస్తుంది. ఈ వేడుకలో అందరితో కలసి గడపటం గొప్ప అనుభూతిని ఇస్తోంది. హాయ్ నాన్నకి మ్యాజిక్ కియరా. మృాఎణాల్ అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. దర్శి ఈ



సినిమాతో చాలా ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యాడు. ఇందులో నటించిన అందరూ తమ సినిమా అని వోన్ చేసుకున్నారు. జయరాం, నాజర్, శిల్పా బ్రిలియంట్‌గా పెర్ఫార్మ్ చేశారు. రితిక చాలా మంచి పాత్ర చేసింది. హేషం ఏదైనా బోలెడంత ఇష్టం, ప్రేమతో చేస్తాడు. అది ప్రతి పాటలో, బీట్‌లో కనిపించింది. ఈ సినిమాకి ప్రాణం పెట్టి చేశాడు. మ్యాజిక్ క్రియేట్ చేశాడు. షానుతెలుగులో చేసిన మూడు సినిమాలు నావే. ఈ విషయంలో చాలా ఆనందంగా వుంది. షాను కెమరాతో కథ చెప్పగలిగే గ్రేట్ టెక్నిషియన్. తన ప్రతి ఫేం ఒక కథ చెబుతుంది. మోహన్, విజయేందర్ ఇది మొదటి సినిమా. కొత్త ప్రొడక్షన్ హౌస్ కి మ్యాజికల్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వగలిగితే గొప్ప ఆనందంగా వస్తుంది. అలాంటి అనుభూతి హాయ్ నాన్నతో నేను ఇచ్చినందుకు చాలా ఆనందంగా వుంది. ఈ రోజు తర్వాత హాయ్ నాన్న టీం ని మిస్ కావచ్చు, కానీ హాయ్ నాన్నకి వచ్చిన ప్రేమని మాత్రం మిస్ కాను. ఈ ప్రేమ ఎక్కడా ఆగదు. అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# దూరమే తీరమై.. మధురం



డిఫరెంట్ మూవీస్తో తనదైన గుర్తింపు సంపాదించుకున్న హీరో నందమూరి కళ్యాణ్ రామ్ లేటెస్ట్ మూవీ డెవిల్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్పై అభిషేక్ నామా దర్శక నిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ ఎత్తున విడుదలకు సన్నద్ధమవుతోంది. ఇదొక పీరియడ్ డ్రామా. బ్రిటీష్వారు ఇండియాను పరిపాలించిన కాలానికి సంబంధించిన కథతో తెరకెక్కిన సినిమా కావటంతో నాటి పరిస్థితులను ఆవిష్కరించేలా భారీగా సినిమాను చిత్రీకరించారు.,డెవిల్ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్, పాటలు, టీజర్ సూపర్బ్ రెస్పాన్స్ను రాబట్టకున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం మేకర్స్ ఈ మూవీ నుంచి దూరమే తీరమై.. అనే లిరికల్ వీడియో సాంగ్ను రిలీజ్ చేశారు. సమీర భరద్వాజ్ ఈ పాటను రాసి పాడటం విశేషం. డెవిల్ చిత్రంలో ఎవరికీ అంతు చిక్కని ఓ రహస్యాన్ని ఆయన ఛేదించే బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్గా నందమూరి కళ్యాణ్ రామ్ ఆకట్టుకోబోతున్నారు. గత ఏడాది తెలుగు సినీ ఇండస్ట్రీలో వన్ ఆఫ్ బిగ్గెస్ట్ హిట్ మూవీగా నిలిచిన బింబిసారతో మెప్పించిన కళ్యాణ్ రామ్ ఈ ఏడాది డెవిల్‌తో మెప్పించటానికి రెడీ అవుతున్నారు. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్పై అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తూ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. ఎన్నో మంచి చిత్రాను మనకు అందించిన అభిషేక్ పిక్చర్స్ సంస్థలో రూపొందుతోన్న ఈ సినిమాకు శ్రీకాంత్ విస్సా మాటలు, స్క్రీన్ ప్లే, కథను అందించారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత సారథ్యం వహిస్తుండగా సౌందర్ రాజన్ సినిమాటోగ్రాఫర్గా వర్క్ చేశారు. గాంధీ నడికుడికర్ ఈ సినిమాకు ప్రొడఓన్ డిజైనర్గా బాధ్యతలను నిర్వహించారు. తమ్మిరాజు ఎడిటర్గా వర్క్ చేస్తున్నారు.



# ఆపరేషన్ వాలెంటైన్

## ది ఫస్ట్ స్ట్రైక్



నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొంది తెలుగు, హిందీ భాషలలో చిత్రీకరించబడిన ఈ ద్విభాషా చిత్రం హై ఆక్టేన్ యాక్షన్ ఏరియల్ అడ్వంచర్ ని ప్రామిస్ చేస్తోంది. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్ గత సంవత్సరం విడుదలైన విజయవంతమైన చిత్రం 'మేజర్' తర్వాత మరొక దేశభక్తి అడ్రినలిన్ పంపింగ్ థ్రిల్లర్ 'ఆపరేషన్ వాలెంటైన్'తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, మానుషి చిల్లర్ జంటగా నటించిన ఈ చిత్రం మోషన్ టీజర్ గత వారం విడుదలై ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ థ్రిల్ ని ఇచ్చింది. వారి ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ మేకర్స్ ఈ చిత్రం 'ది ఫస్ట్ స్ట్రైక్' టీజర్ను విడుదల చేశారు. శక్తి ప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించిన ఈ చిత్రం టీజర్ ప్రేక్షకులకు గూస్బంప్స్ ని ఇచ్చింది. 'ది ఫస్ట్ స్ట్రైక్' లో హీరో వరుణ్ తేజ్ కొన్ని పవర్ ఫుల్ డైలాగ్స్ తో పాటు అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. 'ఈ దేశం గాంధీజీతో పాటు సుభాష్ చంద్రబోస్ ది కుడా' అని శత్రువులకు గుర్తు చేయడం మన దేశానికి ఎంత ముఖ్యమో తెలియజేస్తూ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. వందేమాత్రం నేపథ్య సంగీతం ప్రేక్షకులలో దేశభక్తిని రేకెత్తిస్తోంది. ఇది అతిపెద్ద వైమానిక దాడిని చూసేందుకు ఆసక్తిని కలిగిస్తుంది. ఈ సినిమా కథ మన వైమానిక దళ హీరోల ధైర్య సాహసాలు, దేశాన్ని రక్షించడంలో వారు ఎదుర్కొనే సవాళ్ల నేపథ్యంలో వుంటుంది. నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన ఆపరేషన్ వాలెంటైన్ దేశభక్తి, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ ఎంటర్టైనర్. ఇందులో అర్జున్ దేవ్గా వరుణ్ తేజ్, రాడార్ ఆఫీసర్ పాత్రలో మానుషి చిల్లార్ నటించారు. మానుషి తన పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయారు. ఆపరేషన్ వాలెంటైన్ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్ సందీప్ ముద్దా నిర్మించారు.

# వాట్ ది ఫిష్ ఫస్ట్ లుక్

నిహారిక కొణిదెల 'వాట్ ది ఫిష్' తో కమర్షియల్ కమ్ బ్యాక్ ఇస్తున్నారు. ఇందులో నిహారిక ప్రధాన పాత్ర పోషిస్తోస్తున్నారు. వరుణ్ కోరుకొండ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమౌ తున్నారు. 'వెన్ ది క్రేజీ బికమ్స్ క్రేజి యర్' అనేది సినిమా ట్యాగ్లైన్. 'వాట్ ది ఫిష్' అత్యుత్తమ సాంకేతిక ప్రమాణా లతో భారీ స్థాయిలో రూపొందుతోంది. సిక్స్ సినిమాస్పై విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియాతో పాటు ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్లో నిహారిక స్టైలిష్గా నడుస్తూ కనిపించారు. తన వెనుక డాలర్ ఇమేజ్ వుంది. నిహారిక ఎలిగెంట్ అవతార్లో మెరిసే వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. ఆమె పాత్ర అష్టలక్ష్మి అకా ఏయస్ హెచ్. ఈ పాత్రని చాలా యూనిక్ గా డిజైన్ చేశారు. తెలుగు సినిమాలో ఇంతకు ముందెన్నడూ చూడని పెర్ఫార్మెన్స్ -ఓరియెంటెడ్, యాక్షన్- డ్రివెన్ పాత్ర. ఆమె పాత్ర ప్రేక్షకులని అద్భుతంగా అలరించబోతుందని దర్శకుడు చెప్పారు. ఈ చిత్రా నికి శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తుండగా, సూర్య బెజవాడ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. వివిధ భాషల్లో తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# మారుతి నగర్ సుబ్రమణ్యం షూటింగ్ పూర్తి



రావు రమేష్... తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని పేరు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతి భావం తుడైన నటుడు. తండ్రికి తగ్గ తనయుడి గా... తనదైన డైలాగ్ డెలివరీతో ప్రేక్షకులను ఎంత గానో ఆకట్టుకున్నారు. రావురమేష్ ఎంపిక చేసు కునే పాత్రలు, వాటిలో ఆయన నటన ప్రేక్షకులను ఎప్పటికప్పుడు మెప్పిస్తూ వస్తున్నాయి. సినిమా ఫలితం ఎలా ఉన్న రావు రమేష్ క్యారెక్టర్లు మాత్రం ఎప్పుడూ హిట్ అవుతూ వచ్చాయి. అటువంటి నటుడు ఇప్పుడు ఓ సినిమాలో ప్రధాన పాత్ర పోషి స్తున్నారు. రావు రమేష్ టైటిల్ పాత్రలో పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలు సం యుక్తంగా నిర్మిస్తున్న సినిమా 'మారుతి నగర్ సుబ్ర మణ్యం'. పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మూవీస్ 'పుష్ప', 'కెజియఫ్', 'ధమాకా' తర్వాత ఆయన ఫుల్ లెంగ్త్ రోల్ చేస్తున్న చిత్రమిది. ఇందులో నటి ఇంద్రజ కీలక పాత్రధారి. 'హ్యాపీ వెడ్డింగ్' ఫేమ్ లక్షణ్ కార్య ఈ చిత్రానికి దర్శకుడు. ఫుల్ ఫ్లెడ్జ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తి అయ్యింది. దర్శకుడు లక్ష్మణ్ కార్య మాట్లాడుతూ "రావు రమేష్ గారిని ఇప్పటి వరకు చూసిన దాని కన్నా పదిరెట్లు ఎక్కువ ఎంటర్‌టైన్ క్యారెకర్‌లో కనిపిస్తారు. చిత్రీకరణ పరంగా ఆయన మాకు ఎంతో సహాయం చేశారు. ఆయన షెడ్యూల్ బిజీగా ఉన్నప్పటికీ... ఎక్కువ డేట్స్ కేటాయించి సినిమా పూర్తి కావడానికి మాకు ఎంతో సపోర్ట్ చేశారు. ఈ సినిమాపై, మాపై ఆయనకు అంత నమ్మకం, ప్రేమ ఉన్నాయి. తెలుగు ప్రేక్షకులకు 'మారుతి నగర్ సుబ్రమణ్యం' ఫుల్ ఎంటర్‌టైన్మెంట్ అందిస్తుంది" అని చెప్పారు. నిర్మాతలు మాట్లాడుతూ "క్యారెక్టర్స్ సెలక్షన్ విషయంలో నిజాయతీగా ఉండే రావు రమేష్ గారు... 'మారుతి నగర్ సుబ్రమణ్యం' చేయడానికి ప్రధాన కారణం మా దర్శకుడు లక్ష్మణ్ కార్య రాసిన కథ. ఈ సినిమాలో కథ, ఆ కథలో భాగంగా కామెడీ ఉంటాయి. ముఖ్యంగా లక్ష్మణ్ కార్య రాసిన మాటలు అందరినీ నవ్విస్తాయి. ఆ డైలాగులు రావు రమేష్ గారు చెప్పిన తీరు థియేటర్లలో విజిల్స్ వేయిస్తూ నవ్వించడం ఖాయం.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044

